


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## వర్షాలపై అప్రమత్తం
- అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష

3

## పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత


4




# ఐ యామ్ ఏ మార్గదర్శి!

- కుప్పంలో 250 పేద కుటుంబాలను దత్తత తీసుకున్న చంద్రబాబు
- చెప్పడమే కాదు... నేనూ ఆచరిస్తున్నానని ప్రకటన
- తన కుటుంబం మొత్తం మార్గదర్శులుగా ఉంటుదని వెల్లడి
- ప్రతి బంగారు కుటుంబానికీ విజన్ డాక్యుమెంట్
- కుటుంబాల ఆదాయం పెరిగేలా ప్రణాళికలకు సర్వే
- ఆగస్టు 15నుంచి పీ-4 మొదటి దశ అమలు
- పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కలిసిరావాలి
- పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 'ఐ యామ్ ఏ మార్గదర్శి' పోస్టర్ ఆవిష్కరించిన సీఎం
- పీ-4పై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత

2



## మాకు గర్వకారణం
### సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): భారత రక్షణ వ్యవస్థ వృద్ధికి ఆంధ్రప్రదేశ్ దోహదపడటం గర్వకారణమని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ కర్నూలులోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌వద్ద యూఏవీ- లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి (యూఎల్‌పీజీఎం -వి-3) విజయవంతమైన విషయం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ప్రయోగాత్మక పరీక్షలో భాగస్వామ్యమైన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు. ఇది మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. -యూఎల్‌పీజీఎం -వీ 3 విజయం ఆత్మనిర్భర్ భారత్‌యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## దృఢ సంకల్పమే నీ విజయం
### కోనేరు హంపికి సీఎం చంద్రబాబు అభినందన

అమరావతి (చైతన్య రథం): జార్జియాలో జరుగుతున్న ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో భారత మహిళా గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకోవడం హర్షణీయమని సీఎం చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకున్నందుకు భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపికి అభినందనలు. ఆమె దృఢ సంకల్పం, ప్రతిభ ప్రశంసనీయం, స్ఫూర్తిదాయకం. తల్లీ.. మేమంతా నిన్ను ప్రోత్సహిస్తున్నాము' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వరల్డ్ కప్‌లో ఫైనల్లో అడుగుపెట్టిన తొలి ఇండియన్‌గా హంపి ఘనత సాధించడం తెలిసిందే.

## ఇది చారిత్రాత్మక క్షణం
### - కోనేరు హంపికి మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరుకున్న గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. మన దేశానికే చెందిన ఇద్దరు అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరటం భారత చెస్‌కు ఒక చారిత్రాత్మక క్షణంగా అభివర్ణించారు. ఉత్కంఠభరితమైన ముగింపు కోసం తలపడుతున్న ఇద్దరు క్రీడాకారిణులకు ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## మెట్రో మూడేళ్లలో పూర్తి

- విశాఖ మెట్రోరైల్‌కు టెండర్లు పిలిచాం
- ఒకటి,రెండు రోజుల్లో విజయవాడకు
- మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి
- కన్సల్టెన్సీ సంస్థలతో ఎంఓయూలు

3




## దుష్ప్రచారాలు నమ్మవద్దు

- మూడేళ్లలో అమరావతి పూర్తిచేస్తాం
- రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ

- వివరాలు 5 లో..

## విస్తరించిన స్నేహహస్తం!

- భారత ప్రధాని మోదీకి ముయిజ్జు ఆత్మీయ స్వాగతం
- మాల్దీవుల రక్షణ కార్యాలయంపై ప్రత్యక్షమైన మోదీ
- ఇరు దేశాల దౌత్యసంబంధాల మెరుగుపై విశ్వాసం



14

## ఆయుష్ విభాగంలో 358 పోస్టుల భర్తీ
- వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

- వివరాలు 4లో..

## డ్రోన్ యుద్ధతంత్రంలో కీలక ముందడుగు

- కర్నూలు జిల్లాలో క్షిపణి పరీక్ష విజయవంతం
- ఎక్స్ ద్వారా వెల్లడించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

7




# ఐ యామ్ ఏ మార్గదర్శి!

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు 'ఐ యామ్ మార్గదర్శి' బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ-4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ఐ యామ్ మార్గదర్శి' పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతికి ప్రణాళిక రూపొందిస్తాను. ఐ యామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ-4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ-4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్నిచోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలన్నారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతోపాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలన్నారు. పీ-4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకువస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు.



- కుప్పంలో 250 పేద కుటుంబాలను దత్తత తీసుకున్న చంద్రబాబు
- చెప్పడమే కాదు... నేనూ ఆచరిస్తున్నానని ప్రకటన
- తన కుటుంబం మొత్తం మార్గదర్శులుగా ఉంటుదని వెల్లడి
- ప్రతి బంగారు కుటుంబానికీ విజన్ డాక్యుమెంట్
- కుటుంబాల ఆదాయం పెరిగేలా ప్రణాళికలకు సర్వే
- ఆగస్టు 15నుంచి పీ-4 మొదటి దశ అమలు
- పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కలిసిరావాలి
- పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 'ఐ యామ్ ఏ మార్గదర్శి' పోస్టర్ ఆవిష్కరించిన సీఎం
- పీ-4పై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత

### నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు

"పీ-4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైనవారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన వారే సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలామందికి మంచి ఆలోచనలుంటాయి. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటివారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ-4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు.

### ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్..

"బంగారు కుటుంబాలుగా నమోదైనవారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏంచేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికీ విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మార్గదర్శులుగా 57,503 మంది నమోదు :

'బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. "మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయస్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని... మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షలమంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని.. విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### 3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు :

3 విధానాల్లో జీరో పావర్టీ పీ-4 అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం. ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు... పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికిమించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

### ఆగస్టు 15నుంచి పీ-4 ఫేజ్-1

"ఆగస్టు 15నుంచి పీ-4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గరనుంచి ఎమ్మెల్యే వరకూ పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శినుంచి క్షేత్రస్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పనిచేయాలి. వచ్చే 15 రోజుల్లో దీనికోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి" అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళికశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వర్షాలపై అప్రమత్తం

## - అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష



## కైకాలకు సీఎం నివాళి

అమరావతి (చైతన్య రథం): వైవిధ్యమైన నటనతో అశేష సినీ అభిమానులను సొంతం చేసుకున్న నటుడు కైకాల సత్యనారాయణ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'సుమారు 800 చలన చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలను పోషించి సినీ అభిమానులను ఆరు దశాబ్దాలపాటు మెప్పించిన పరిపూర్ణ నటుడు, తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కైకాల సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన కళాసేవను, ప్రజాసేవను స్మరించుకుందాం' అని సీఎం చంద్రబాబు నివాళి ప్రకటించారు.

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి అనిత వాతావరణ పరిస్థితులపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. వాయుగుండం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, జార్ఖండ్ వైపుగా ఇది కదిలే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

### ప్రజలకు హైఅలర్ట్

కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే



అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురవచ్చని చెబుతున్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని, తీరం వెంబడి గంటకు 40-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తీరాల్లో అలలు 2.9 నుంచి 3.6 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని చెబుతున్నారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు హోర్డింగ్‌లు, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, వృక్షాల వద్ద నిలబడరాదన్నారు.

### అత్యవసర చర్యలపై అధికారులకు సూచనలు

వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయంతో గండ్లు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి మంత్రి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ 112, 1070, 1800 425 0101 నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు.

# మెట్రో రైల్ ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తి

- విశాఖ మెట్రోకు టెండర్లు పిలిచాం
- ఒకటి,రెండు రోజుల్లో విజయవాడకు
- మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి
- కన్సల్టెన్సీ సంస్థలతో ఎంఓయూలు



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్ట్‌ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. శుక్రవారం నగరంలోని లోని సీఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014 ఏపీ రీఆర్గనైజేషన్ చట్టం ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ఫీజిబులిటీ రిపోర్టు అధ్యయనం చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ముందుగా విశాఖపట్టణంలో మెట్రో రైల్‌కు టెండర్లు పిలిచామన్నారు. ఒకటి, రెండు రోజుల్లో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలుస్తామన్నారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందన్నారు. మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా గురువారం జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతా మొత్తాన్ని కేంద్రం అనుమతితో 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రమే అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం మెట్రో రైల్ నిర్మాణాన్ని పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. నేడు దేశవ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య ఉందని, దానికి పరిష్కారంగా బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్, తదితర నగరాల్లో మెట్రో రైళ్ల నిర్మాణాలను చేపట్టారన్నారు.

జంక్షన్ల వద్ద ట్రాఫిక్‌కు ఏవిధమైన ఆటంకాలు లేకుండా రెండంచెల ఫ్లై ఓవర్‌లు నిర్మిస్తామన్నారు. కింది భాగంలో ప్రయాణికుల వాహనాలు, పై భాగంలో మెట్రో రైళ్లు వెళ్లేలా ఫ్లై ఓవర్‌లు ఉంటాయన్నారు. దీనివల్ల వాహనాదారులు ఏ విధమైన ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రయాణించవచ్చన్నారు. విశాఖపట్టణం మెట్రో రైల్ నిర్మాణాన్ని విశాఖపట్టణం మహానగర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండు దశల్లో చేపడతామన్నారు. మొదటి ఫేజ్‌లో మూడు కారిడార్లలో మొత్తం 46 కి.మీ మెట్రో లైన్ నిర్మాణం ఉంటుందన్నారు. 42 స్టేషన్లతో, రూ. 11,490 కోట్ల అంచనాతో పనులు చేపడతామన్నారు. మొదటి కారిడార్‌ను స్టీల్ ప్లాంట్ గేటు నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కి.మీ మేర 29 స్టేషన్లతో నిర్మిస్తారు. రెండో కారిడార్ గురుద్వారా జంక్షన్ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు 5.7 కి.మీ మేర ఆరు స్టేషన్లతో, మూడో కారిడార్ తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు 6 కి.మీ మేర మెట్రో లైను 7 స్టేషన్లతో నిర్మిస్తారు.

విజయవాడ మెట్రోను రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ) ఆధ్వర్యంలో మొదటి ఫేజ్‌ను రూ. 10,118 కోట్ల అంచనా వ్యయంతో 38.40 కి.మీ మేర నిర్మిస్తామన్నారు. మొదటి కారిడార్‌లో పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి గన్నవరం ఎయిర్ పోర్టు వరకు 25.9 కి.మీ మేర, రెండో కారిడార్‌ను పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి పెనమలూరు వరకు 12.5 కి.మీ మేర చేపట్టనున్నారన్నారు.

### కన్సల్టెన్సీ సంస్థలతో ఎంఓయూలు

విశాఖ, విజయవాడ మెట్రో రైళ్ల నిర్మాణం, పర్యవేక్షణ, సాంకేతిక సహకారం కోసం కన్సల్టెన్సీ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి, కన్సల్టెన్సీ సంస్థల ప్రతినిధులు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. విజయవాడ మెట్రోపై టిప్సా సంస్థతో, విశాఖ మెట్రోపై శిస్టా కన్సల్టెన్సీలతో ఎంఓయూ కుదుర్చుకున్నారు.

### కౌలు చెల్లింపు

అమరావతి రాజధాని రైతులకు జరీబు భూములకు రూ. 50,000, నాన్ జరీబు భూములకు రూ. 30,000 చొప్పున కౌలు చెల్లించామన్నారు. 18,638 మంది రైతులకు రూ. 163.67 కోట్లను చెల్లించామన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని రాజధాని రైతులను కోరారు. ఖాతాల్లో ఇబ్బందులతో ఇంకా కొద్దిమందికి డబ్బులు జమ కాకపోయినా త్వరలోనే వాటిని కూడా సరిచేసి అందిస్తామన్నారు. ఏపీ సచివాలయంలో తాత్కాలికంగా పనిచేస్తున్న స్కావెంజర్స్, స్వీపర్స్‌కు రాజధాని ప్రాంతంలోని పేదలకు అందించే విధంగా పెన్షన్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీచేశామన్నారు.

కాగా ఇళ్ల నిర్మాణాలకు మిక్స్‌డ్ డబుల్‌డ్ విధానంలో అనుమతులు ఇస్తున్నామన్నారు. క్రింది అంతస్తులో పార్కింగ్, మొదటి అంతస్టులో కమర్షియల్ నిర్మాణాలు, రెండో అంతస్తులో రెసిడెన్షియల్‌గా ఉండేలా పర్మిషన్స్ ఇవ్వడంతో వాక్ టూ వర్క్‌లా పరిస్థితులు మారిపోతున్నాయన్నారు.

### జగన్ లాంటి దుర్మార్గుడు

# దేశంలోనే ఉండడు

- వైసీపీ పాలనలో అధోగతిలో రాష్ట్రం
- సీఎం చంద్రబాబు కృషితో అభివృద్ధి బాటలో ఏపీ
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

బాపట్ల (చైతన్యరథం): జగన్ లాంటి దుర్మార్గుడు దేశంలో ఎక్కడా కనిపించడని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బాపట్ల నియోజకవర్గంలోని కొత్త నందాయపాలెం గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఐ.పేట నుండి కొత్త నందాయపాలెం వరకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో కలిసి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామంలోకి అడుగుపెట్టిన మంత్రి, ఎమ్మెల్యేకు గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి, ఎమ్మెల్యే, నాయకులు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలను మంత్రి, ఎమ్మెల్యే సత్కరించారు.నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అందజేశారు.

ఈసందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రానికి వెలుగులు తిరిగొస్తున్నాయన్నారు. ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ రాష్ట్రాన్నితిరిగి అభివృద్ధిబాటలో పరుగులు తీయిస్తున్న దార్శనికుడు సీఎం చంద్రబాబునాయుడు అని కొనియాడారు.

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. పేదల కోసం మొదలు పెట్టిన అన్న క్యాంటీన్లు వైసీపీ ప్రభుత్వ హయాంలో మూతపడ్డాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పునరుద్ధరించి పేదల ఆకలి తీరుస్తోందన్నారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ రాజశేఖర్, జెడ్పీటీసీ వేణుగోపాల్, ఇతర మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

- చెప్పింది చేస్తున్నాం, చేసేదే చెబుతున్నాం
- సమాజ హితమే ప్రభుత్వ ధ్యేయం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



తిరుపతి(చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమ ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం ప్రగతి పథం వైపు దూసుకువెళుతోందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ సుగుణమ్మ తో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిం చడంతో పాటు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది.. చేసిందే చెబుతోంది. కక్ష సాధింపులకు తమ ప్రభుత్వం దూరం.. సమాజ హితమే మా ధ్యేయం..శాంతిభద్రతల స్థాపనే ముఖ్యం అని స్పష్టం చేశారు. తలరాతలు మార్చేవాడు చంద్రబాబు అయితే, ప్రజల తలకాయలతో ఆడుకునేవాడు జగన్‌రెడ్డి అని విమర్శించారు. వైసీపీ నేతలు తమ కక్షలు, పగ లు తీర్చుకోవడానికి, ప్రజలను వేధించడానికి మరలా అధికా రంలోకి రావాలనుకుంటున్నారు తప్ప ప్రజా సేవ చేయటానికి కాదన్నారు. ప్రజలు వారి వైఖరిని గమనిస్తున్నారన్నారు.

### టీడీపీతోనే సీమలో ప్రాజెక్టులు

రాయలసీమలో ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు చూసినా గుర్తొచ్చేది అన్న ఎన్టీఆర్, చంద్రబాబే. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయి. హంద్రీ నీవాకు చివరిన ఉన్న అడివిపల్లి రిజర్వాయర్ కు నీటిని తీసుకొస్తామని స్పష్టంచేశారు. నీవా బ్రాంచ్ కెనాల్ ద్వారా కళ్యాణి డ్యామ్ నింపి తిరుపతికి తాగు నీటిని అందిస్తామని తెలిపారు. తిరుపతి పట్టణంలో తాగు, పారిశ్రామిక అవసరాలకు నీటిని అందించేలా కండలేరు రిజర్వాయర్ నుంచి నాలుగు టీఎంసీల నీటిని మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్‌కు తరలిస్తామని హామీ ఇచ్చారు. జగన్ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి మద్యాన్ని ఆదాయంగా మార్చుకున్నా డు. ప్రజారోగ్యంతో, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. నాడు కల్తీ మద్యం తాగి వందల మంది అనారోగ్యం పాలవడా నికి, ప్రాణాలు పోగొట్టుకోవడానికి కారణమయ్యారని విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం కక్షలు, కార్పణ్యాలకు దూరమన్నా రు. అయితే తప్పులు చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలి గించాలని చూసినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఆయుష్‌లో 358 పోస్టుల భర్తీకి నిర్ణయం

- సేవల విస్తరణకు సత్వర నియామకాలు
- వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా రాష్ట్రంలో ఆయుష్ సేవలను విస్తృతం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఈ విభాగంలో 358 మంది వైద్యు లు, ఇతర సిబ్బందిని వెంటనే నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 71 మంది డాక్టర్లు, 26మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లు, 90మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు మొత్తం 358 మందిని సత్వరమే నియమించడానికి వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనా కాలంలో ఆయుష్ సేవలపై కేవలం రూ.37 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనికి భిన్నంగా మంత్రి చొరవతో 2024-25 సంవత్సరానికి రాష్ట్రానికి కేంద్రం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2024-25 సంవత్సరానికి కేంద్రం ఆమోదించిన స్టేట్ యానువల్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరా నికి రాష్ట్రంలో ఆయుష్ మిషన్ కింద రూ.250కోట్ల మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఈ స్థాయిలో ఆయుష్ సేవల విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో ఈ విభాగంలో సిబ్బంది కొరతపై మంత్రి సమీక్షించి తక్షణమే 358పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆయుష్ సేవలు అందించేందుకు 71 మంది డాక్టర్లను, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లు, సహాయక సిబ్బంది, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు ఇతర సిబ్బందిని నియమించ నున్నారు. వీరిని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వైద్య సేవల నియామకాల మండలి ద్వారా ఎంపిక చేస్తారు. మద్యానికి బాని సలైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి ముగ్గురు సైక్రియాటిస్టు లను కూడా నియమిస్తారు.

## పీ4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

**విదేశీ విద్య లబ్ధిదారులు సహకరించాలి - బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 మోడల్‌లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయను న్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకు దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. మార్గ దర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందిం చాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథ కం విద్యార్థులకు పిలుపునిచ్చారు.

### ప్రజా భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ

ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగు కు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపు తుందని తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తు న్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని వివరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నా రు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున అందజేసినట్లు చెప్పారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వోప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామని వివ రించారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగిన దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరు గైన సౌకర్యాలు అందించగలుగుతామ న్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగ స్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని తెలిపారు.

### ఈ మెయిళ్లతో సంప్రదింపులు

కార్పొరేట్‌కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరారు. ఈ మేరకువారితో ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు వెల్లడించారు. ఏదైనా హాస్టల్‌ను దత్తత తీసుకోవచ్చున న్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారిఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, మరమ్మతులు, ఆర్వో ప్లాంట్లు, విద్యుత్ సదుపాయం కోసం సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీలు కూడా ఏర్పాటు చేయవచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్ల తో పాటు విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవ్వవచ్చని వివరించారు. హాస్టళ్ల పరిసరాల సుందరీకరణకు దాతలు ముందుకు రావాలని కోరారు. నిర్మాణాలు, మెటీరియల్లపై దాతల పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింతమంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగు తుందని తెలిపారు. సామాజిక సేవపై ఆసక్తి కలిగి పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్న వారు director apbc welfare@gmail.com మెయిల్ లేదా 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## కూటమి పాలనతోనే అభివృద్ధి బాటలు

- హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

కర్నూలు(చైతన్యరథం): కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరు గుతున్నాయని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపా రు. కృష్ణగిరి మండలం బొంతిరాళ్ల గ్రామంలో జరిగిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతు న్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పెరిగిన పింఛన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వంద నం వంటి సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం అమలుకానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మూడేళ్లలో అమరావతి పూర్తిచేస్తాం

- రాజధానిపై దుష్ప్రచారాలు నమ్మవద్దు
- రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు
- వైసీపీ నిర్వాకంతో సింగపూర్‌తో రిలేషన్స్ కట్
- చంద్రబాబు పర్యటనతో ఆ ముద్ర తొలగిస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి(చైతన్యరథం): రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ప్రజలకు, అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులుపూర్తిచేసి తీరుతామని స్పష్టంచేశారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు, గెజిటెడ్ అధికారులు టైప్-1, టైప్-2, గ్రూప్-డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు.పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేలపాడులో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది. పాత టెండర్లు రద్దు చేయలేదు..కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చిందని వివరించారు. గతంలో మధ్యలో నిలిచిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై, ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేశాం. ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం అమరావతిలో సుమారు 10 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అవసరమైన యంత్రాలు పనుల్లో ఉన్నాయి. నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్ల లో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం. వీటిలో 9 టవర్ల నిర్మాణంపూర్తయింది. మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్త వుతుంది. ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140ఫ్లాట్లు నిర్మిస్తున్నాం.వీటిలో 11టవర్ల నిర్మాణం పూర్తయింది. మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది. భవనాల నిర్మాణాలతోపాటు రోడ్లు, తాగునీరు, డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి. మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్‌షిప్ తయారుకానుంది. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారి కోసం అవసరమైన అన్నివసతులు కల్పిస్తున్నాం. ఎస్ఆర్ఎం, విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్‌కాలేజీలు నెలకొల్పుతున్నాయి. ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50చొప్పున పడకలతో రెండు ఆసుపత్రులు వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నాయి. అలాగే ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్‌ఈ స్కూల్స్ వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఏర్పాటు చేయనున్నాయి. ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నా మని వివరించారు.

### రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు

రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. వర్షాలవల్ల కొంచెం ఇబ్బంది ఉంది.ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తిచేశామని తెలిపారు. 360 కి.మీ మేర ట్రంక్ రోడ్లు, 1500 కిలో మీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయి. కొండవీటి వాగు,పాలవాగు, గ్రావిటీ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.

### సింగపూర్ ప్రభుత్వాన్నీ వేధించిన వైసీపీ

గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు. 2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం. ఆ దేశ ప్రధాని, ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం. రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం. దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు, బ్యాంకులు వస్తే పెద్దఎత్తున ఉద్యోగాలు వచ్చేవి. అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు. అక్కడికివెళ్లి మరీవారిని వేధించారు.దీంతో సింగపూర్ ప్రభుత్వానికి, ఏపీ ప్రభుత్వానికి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయని తెలిపారు.

## పీ4లో కృష్ణాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో సమీక్ష
- రైతుబజార్లలో సదుపాయాలకు సూచనలు

మచిలీపట్నం(చైతన్యరథం): పీ4 కార్యక్రమం అమలులో కృష్ణా జిల్లాను రోల్ మోడల్‌గా మార్చాలని, అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. మచిలీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదా రులకు నాణ్యమైన కూరగాయలు అందేలా చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని రైతుబజార్లలో సదుపాయాలు మెరుగు పరచాలని సూచించారు. రైతు బజార్లకు విస్తృతమైన ప్రచారం కల్పించాలని సూచించారు. మరోవైపు రోడ్లపై పశువుల సంచారా న్ని నివారించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరం మేరకు క్యాటిల్ షెడ్లకు పశువులను తరలించి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. రోడ్లపై తిరిగే పశువుల రైతులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో, మార్కెటింగ్ ఏడీతో చర్చించారు. పథకం అమలు, మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక గురించి అడిగి తెలుసుకున్నారు.



## 10 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు



- ఈ ఏడాది చివరి నాటికి పంపిణీ
- కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి కృషి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- 453 మందికి ఉచితంగా సైకిళ్ల పంపిణీ

అద్దంకి(చైతన్యరథం): అద్దంకి నియోజవర్గ పరిధిలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న సుమారు 10 వేల మంది విద్యార్థులకు ఈ ఏడాది చివరి నాటికి సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముందుగా సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 104 మంది విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం మక్కెనవారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 349 మంది విద్యార్థులకు కూడా సైకిళ్లను అందజేశారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 453 మంది విద్యార్థులకు సైకిళ్లను అందించారు. అనంతరం కొమ్మాలపాడు పాఠశాల ఆవరణలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లు అందించిన కార్పొరేట్ కంపెనీ ఉపాధ్యక్షుడు రఘురామ్‌తో పాటు ఇతర కంపెనీల ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో మంత్రి లోకేష్ పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని పేర్కొన్నారు. మక్కెనపాడు పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ అవసరమని కొందరు అధ్యాపకులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా అసంపూర్తి భవనాలను వెంటనే పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు అవసరం అయితే నూతన భవనాల నిర్మాణం కూడా చేపడతామని హామీ ఇచ్చారు.

### చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని తెలిపారు. మేజరు, మైనరు కాల్వలను కూడా శుభ్రం చేశామని, పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. పూడికతీత పనులకు ఇంకా అవసరమైతే సొంత మిషన్లు పంపిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన గ్రామాల రైతులు సంప్రదించాలని కోరారు. గతేడాది కూడా ఇదే విధంగా సొంత మిషన్లతో కాలువల పూడికతీత పనులు పూర్తి చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే రైతులకు కూడా రూ.20 వేలు ఆర్థిక భరోసా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

### 46 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అద్దంకి నియోజకవర్గం, సంతమాగులూరు మండలంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 46 మంది లబ్ధిదారులకు చెక్కులను, ఎల్‌ఓసీలను పంపిణీ చేశారు. మక్కెనవారిపాలెం గ్రామంలో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విజయవాడలో జాతీయ తైక్వాండో పోటీలు

- ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని వెల్లడి

విజయవాడ(చైతన్యరథం): చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శుక్రవారం నుంచి ఈ నెల 27 వరకు మూడురోజుల పాటు జరగనున్న 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ – 2025 పోటీలను రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తైక్వాండో పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతకు అనుకూల దిశలో మార్గనిర్దేశం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అన్ని విధాలా కృషిచేస్తుందని తెలిపారు. కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజర య్యారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, అసోసియేషన్ కార్యదర్శి ఎల్.శివభాస్కర్, ఏపీటీఏ ఈసీ మెంబర్ పి.బాలకృష్ణ, వి.రాము, తైక్వాండో సభ్యులు పాల్గొన్నారు.




# ప్రజల పార్టీ టీడీపీ

- రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఏకైక ధ్యేయం
- వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ
- విజయవాడ సెంట్రల్‌లో సూపరిపాలనలో తొలిఅడుగు
- పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజలపక్షానే ఉంటుందని.. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ఏకైక లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 64వ డివిజన్‌లో శుక్రవారం జరిగిన సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. దుర్మార్గుడైన జగన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపించి, ఆర్థిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేసి... రూ.10లక్షల అప్పులు మిగిల్చాడు. నిరుద్యోగులను నిండా ముంచిన జగన్ ఉద్యోగాల కల్పనలో చేతులెత్తేశాడు. పెట్టుబడి పెట్టనివ్వకుండా పలు కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లేలా చేసి రాక్షసానందం పొందాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలకు అవసరమైన సంక్షేమాన్ని అందిస్తున్నాం.. అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతూ రాష్ట్రాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ఒకే రోజు రూ.8700కోట్ల రూపాయలు తల్లికి వందనం పథకానికి విడుదల చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. ఆగస్టు 15నుండి మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్నాం. అదే సమయంలో ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తాం, త్వరలోనే వారికి ఆర్థికంగా తోడ్పాటు అందచేస్తాం. త్వరలోనే టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందచేసేందుకు చర్యలు చేపట్టబోతున్నాం. ఈ ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించటం కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా సీఎం చంద్రబాబు కృషితో ఒప్పందాలు జరిగాయి. ప్రజలు ఎన్నికల్లో వైకుంఠపాళి ఆటలు ఆపేయాలి. అభివృద్ధి, సంక్షేమానికి మద్దతుగా నిలబడాలి. కూటమి ప్రభుత్వం సుస్థిరంగా అధికారంలో ఉండేలా గెలిపించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూనిట్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

- దళిత డ్రైవర్ హత్య కేసు పునర్విచారణపై స్టే కు నిరాకరణ

అమరావతి (చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో పునర్విచారణ జరిపేందుకు రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చని స్పష్టంచేసింది. ఈ కేసు పునర్విచారణపై రాజమండ్రి కోర్టు ఇచ్చిన తీర్పును ఎమ్మెల్సీ అనంతబాబు హైకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. అనంతబాబు పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో ఈ కేసు పునర్విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి.



2022 మే 19న కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. అతడిని హతమార్చిన ఎమ్మెల్సీ అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథబాబు వెల్లడించారు. అనంతబాబును అరెస్ట్ చేసి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యాడు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత..తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సమగ్ర విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కోరింది.

కేసు విషయంలో న్యాయం చేస్తామని, నిందితులను శిక్షిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగానే మృతుడి తల్లి ఫిర్యాదుపై తదుపరి చర్యలు తీసుకున్నారు. కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతికోరుతూ ఇటీవల ప్రత్యేక దర్యాప్తు బృందం రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టును కోరగా..న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. 90రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలుచేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను సవాల్‌చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది.

## హంపి విజయం

# దేశానికి గర్వకారణం

- ఫైనల్లోనూ విజయం సాధించాలి
- మంత్రి,శాప్‌చైర్మన్ అభినందనలు

అమరావతి(చైతన్యరథం): ఫిడే మహిళల వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరిన కోనేరు హంపికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినం దనలు తెలిపారు. హంపి విజయ ప్రస్థానం తెలుగుజాతికి గర్వకారణం..యువతకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. భారత చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా ఫైనల్‌లో హంపి విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలపై యువతలో ఆసక్తి పెంపొం దించేందుకు హంపి విజయం తోడ్పడుతుందని తెలిపారు. ఫైనల్‌లోనూ గెలిచి భారత కీర్తిపతాకాన్ని అంతర్జాతీయంగా ఎగురవేయాలని ఆకాంక్షించారు.

**ఫైనల్‌లోనూ విజయం సాధించాలి: రవినాయుడు**

విజయవాడ: జార్జియాలో జరుగుతున్న ఫిడే మహిళల వరల్డ్‌కప్‌లో భారత మహిళా గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫైనల్‌కు చేరు కోవడం హర్షణీయమని శాప్ చైర్మన్ రవినాయుడు సంతోషం వ్యక్తం చేశారు. సెమీఫైనల్ మ్యాచులో చైనాపై విజయం సాధించి వరల్డ్ కప్ ఫైనల్లో అడుగుపెట్టిన తొలి ఇండియన్‌గా హంపి చరిత్ర సృష్టించిందని తెలిపారు. ఈ సందర్భంగా హంపికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఆమె ప్రదర్శన దేశానికి, తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో జరిగే ఫిడే వరల్డ్ కప్‌లో విజయం సాధించి చరిత్ర లిఖించాలని కోరారు.

# ప్రతిష్ఠాత్మకంగా నేషనల్ స్పోర్ట్స్ డే

- అధికారులతో సమీక్షలో శాప్ చైర్మన్ రవినాయుడు

విజయవాడ (చైతన్యరథం): నేషనల్ స్పోర్ట్స్ డేను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. నేషనల్ స్పోర్ట్స్ డే నిర్వహణపై రవినాయుడు, శాప్ ఎండీ అజయ్ జైన్, ఉన్నతాధికారులు శుక్రవారం సమీక్ష జరిపారు. క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ఆగస్టు 29న ప్రతిష్ఠాత్మకంగా స్పోర్ట్స్ డేను నిర్వహించనున్నట్లు రవినాయుడు తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా ఏడాది పాలనలో సాధించిన క్రీడా విజయాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్రీడాప్రోత్సాహకాల పంపిణీతోపాటు ఏపీలోని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డిస్ట్రిక్ట్, జోనల్, రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీల నిర్వహణకు కసరత్తు చేస్తున్నామని శాప్ ఛైర్మన్ తెలిపారు.

కాగా శాప్ ఎండీ అజయ్ జైన్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో సమర్థవంతంగా స్పోర్ట్స్ డేను నిర్వహించాలన్నారు. క్రీడాసదుపాయాల కల్పన, ఏర్పాట్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలన్నారు. స్పోర్ట్స్ డే విజయవంతానికి ముందస్తు సమాచారంతోపాటు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.



# డ్రోన్ యుద్ధతంత్రంలో కీలక ముందడుగు

- కర్నూలు జిల్లాలో క్షిపణి పరీక్ష విజయవంతం
- ఎక్స్ ద్వారా వెల్లడించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

కర్నూలు (చైతన్యరథం): భారత సాయుధ దళాల డ్రోన్ యుద్ధతంత్రాన్ని మరింత పదును తేల్చే ఆయుధాన్ని కర్నూలు జిల్లాలో విజయవంతంగా పరీక్షించారు. దేశీయంగా అభివృద్ధి చేసిన ఓ క్షిపణిని యూఏవీ లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్పీజీఎం) – వీ3 గా వ్యవహరిస్తున్నారు. కర్నూలు జిల్లాలోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్వోఏఆర్)లో శుక్రవారం ఈ ప్రతిష్ఠాత్మక పరీక్ష జరిగింది.

ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన పంచుకొన్నారు. డీఆర్డీవోను, ఈ క్షిపణి అభివృద్ధి, తయారీలో భాగస్వాములైన ఎంఎస్ఎంఈ, స్టార్టప్స్‌ను ఆయన అభినందించారు. సంక్లిష్టమైన టెక్నాలజీని అర్థం చేసుకోవడంతోపాటు.. ఉత్పత్తి చేయగలిగే సత్తా భారత్కుఉ ఉందని ఈ పరీక్ష నిరూపించిందన్నారు.

యూఎల్పీజీఎం – వీ3కి సంబంధించిన సాంకేతిక అంశాలను బహిర్గతం చేయలేదు. అయితే గతంలో పరీక్షించిన యూఎల్పీజీఎం – వీ2 ప్లాట్‌ఫామ్ పైనే దీనిని అభివృద్ధి చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలో డీఆర్డీవోకు చెందిన ఎన్వోఏఆర్ పరీక్ష కేంద్రాన్ని ఈ పరీక్ష కోసం ఎంచుకొన్నారు. గతంలో కూడా డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను వాడారు. ఈ ఆయుధాన్ని ఫిక్స్‌డ్ వింగ్ మానవ రహిత విమానాలను కూల్చేందుకు వినియోగిస్తారు.

యూఎల్పీజీఎం శ్రేణి ఆయుధాలను తపస్–బీహెచ్, ఆర్చర్ ఎన్‌జీ యూఏవీల కోసం అభివృద్ధి చేశారు. ఇది చాలా తక్కువ ధరతో ఉత్పత్తి చేయవచ్చు. అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదిస్తాయి.



# ఐపీఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

## - రివిజన్ పిటిషన్ కొట్టివేత



హైదరాబాద్ (చైతన్యరథం): ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది.

2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరపు న్యాయవాది శ్రీనివాస్ కపాటియా హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి ఆమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

ఓబుళాపురం మైనింగ్ కేసులో వై. శ్రీలక్ష్మి గతంలో దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. అప్పట్లో దీనిపై విచారించిన న్యాయస్థానం. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై సుప్రీంకోర్టును సీబీఐ ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది.

# మిథున్‌రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్‌ను అనుమతించలేం

## - కోర్టులో జైళ్లశాఖ పిటిషన్

విజయవాడ (చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి కల్పించే సౌకర్యాలపై జైళ్ల శాఖ.. ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జైలులో ఆయనకు ఇంటి భోజనం అనుమతించలేమని, అటెండర్ సౌకర్యం కల్పించలేమని జైళ్ల శాఖ పేర్కొంది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని మిథున్‌రెడ్డిని కోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. మిథున్‌రెడ్డి ప్రస్తుతం రాజమహేంద్రవరం జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఇలాఉంటే బెయిల్ కోసం మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను కూడా కోర్టు ఈ నెల 29కి వాయిదా వేసింది.

# కొండపి రోడ్లకు రూ. 34 కోట్లు

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వెల్లడి
- సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు

తూర్పు నాయుడుపాలెం(చైతన్యరథం): ప్రకాశంజిల్లా కొండపి నియోజకవర్గం లోని పలు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. పాలేరు వాగుపై ముప్పాళ్ల, పైడిపాడు రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి రూ.28 కోట్లు, టంగుటూరు – పాకల రోడ్డుకు రూ.6 కోట్లు మొత్తం రూ.34 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్టు మంత్రి స్వామి తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న 4 ఏళ్లలో కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి స్వామి పేర్కొన్నారు. అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని ఓ ప్రకటనలో మంత్రి స్వామి తెలిపారు.

### ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై

# పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం శుక్రవారం తుది ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. 2026లో మొదటి జన గణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది.

ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, వాటికి గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.



# జోరుగా తొలి అడుగు కార్యక్రమం


పత్తికొండ తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి, కే.ఈ శ్యాంబాబు


కొవ్వూరు టౌన్‌లో ప్రచారం చేపడుతున్న ముప్పిడి వెంకటేశ్వరరావు


రాప్తాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


కర్నూలులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సోమిశెట్టి వెంకటేశ్వర్లు


మంత్రాలయంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు


గుంటూరు తూర్పులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే నసీర్


తాడేపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్


మాచర్ల తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి


అనపర్తిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ నాయకులు, శ్రేణులు


బుక్కపట్నం మండలంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి


పెడన నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత


మంగళగిరిలో ఇంటింటి కార్యక్రమం చేపడుతున్న ఎమ్మెల్సీ పంచుమర్తి


ఏలూరులో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బడేటి చంటి


అనంతపురం అర్బన్‌లో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



దర్శిలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ


మార్కాపురంలో ప్రచారం చేపడుతున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు


గుడివాడలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము


అవనిగడ్డలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

## భీమిలి బీచ్‌లో అక్రమ నిర్మాణాలను పరిశీలించిన కేంద్ర బృందం



విశాఖపట్నం (చైతన్యరథం): భీమిలి సముద్ర తీరంలో అక్రమ నిర్మాణాల ప్రాంతాన్ని శుక్రవారం కేంద్ర పర్యావరణ పరిరక్షణ కమిటి ప్రతినిధులు పరిశీలించారు. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ ఫిర్యాదు మేరకు ఇప్పటికే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి, రోహిత్రెడ్డిపై కేసు నమోదైంది. పర్యావరణ చట్టం 1986 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించారని ఈనెల 10న భీమిలి కోర్టులో ఫిర్యాదు అనంతరం వారిపై కేసు నమోదు చేశారు. అక్రమ నిర్మాణాలపై గతంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



సింహాచలం (చైతన్యరథం): రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో వేంద్ర త్రినాథ రావు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంతరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో ఉన్నత ప్రమాణాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయాల్లో పాలకవర్గాల నియామకానికి ప్రక్రియ ప్రారంభించమన్నారు. రాష్ట్రంలో రూ.500 కోట్లతో దేవాలయాల పునర్నిర్మాణం చేపడుతున్నామన్నారు. దేవాలయాల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. సింహాచలం క్షేత్రంలో గిరిప్రదక్షిణ మహోత్సవం ఎంతో గొప్పగా జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి



రంపచోడవరం (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియా శిరీషదేవి వ్యాఖ్యానించారు. శుక్రవారం రంపచోడవరం మండలం, రంప పంచాయతీ పరిధిలోని పందిరి మామిడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఎమ్మెల్యే శిరీషదేవి... వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రి వద్ద రోగులకు అందించే భోజన నాణ్యత సరిగా లేదని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోగి పట్ల వైద్యులు స్నేహభావంతో మెలగాలని సూచించారు. వైద్యులకు ఎటువంటి ఇబ్బందులున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.

మండలంలోని గురుకుల కళాశాల మరియు పాఠశాలలను సందర్శించి, అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థినిలతో ఎమ్మెల్యే శిరీష దేవి ముచ్చటించి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కాచి, చల్లార్చిన నీటిని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఏఎంసి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై నిరంజనీదేవి, బాపన్న దొర, చోటు, సింహాచలం,జి చిన్న బాబు, పండా చెల్లన్న దొర, వెంకన్న దొర, సురేష్, గణపతి, రమణ, జనసేన పార్టీ నాయకులు పాపులు శ్రీనివాసరావు, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి



పార్వతీపురం/కురుపాం (చైతన్యరథం): జిల్లాలో పీఎం జన్మన్ పథకం కింద చేపడుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో ఆయన పర్యటించారు. పీఎం జన్మన్‌లో మంజూరైన గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పీఎం జన్మన్ కింద ఐదు వేల గృహాలు మంజూరైనట్లు తెలిపారు. వీటిలో 1600 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, 130 వరకు ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన వాటిని డిసెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం జన్మన్ పథకం కింద ఒక్కో ఇంటికి రూ.2.39లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం భద్రగిరి సిహెచ్‌సీ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తిచేసి భవనాన్ని సిద్ధం చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు వంటివి ప్రబలుతున్నాయని, ఇటువంటి తరుణంలో పాత భవనంలో రోగులకు బెడ్స్ సరిపోవని, త్వరగా కొత్త భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కన్నయ్యగూడ అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రం మరమ్మతులకు, పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి, నిర్వహణ కోసం నిధులు మంజూరు చేస్తామని అన్నారు. కురుపాం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేఆర్ఆర్‌సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, కురుపాం ఎంపీడీవో ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్

**●జె బ్రాండ్ ఛీప్ లిక్కర్ వల్ల లివర్ వ్యాధిగ్రస్తులసంఖ్య పెరిగింది : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైసీపీ పాలనలో కల్తీ మద్యంతో జగన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని జె బ్రాండ్ల ఛీప్ లిక్కర్ వల్ల మద్యం సేవించిన ఎన్నోవేల మందికి లివర్ చెడిపోయిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. దీంతో లివర్ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరిగిందని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారని ఆయన తెలిపారు. ఆర్యాపురం టింబర్ మర్చంట్స్ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు (సీఎంఆర్ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను ఇంతవరకు 149 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.1,99,17,774 రూపాయలు చెక్కులు పంపిణీ చేశామని ఇప్పుడు 23 మందికి రూ.11,65,449 విలువ చేసే చెక్కులను అందచేశామని ఆయన చెప్పారు. దీంతో మొత్తం 172 మందికి రూ.2,10,83,223 అందించామని ఆయన వివరించారు. పెండింగ్‌లో ఉన్న మరో 64 మందికి రూ.2,55,72,710 అందించాల్సి ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. తాను అందించిన సీఎం సహాయ నిధి చెక్కులు ఎక్కువగా లివర్ వ్యాధి గ్రస్తులకు అందించామని, దీనిని కారణం జగన్ పాలనలో గత ఐదు సంవత్సరాలుగా ఏపీలో కల్తీ మద్యం విక్రయాలేనని ఆయన అన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నమాటలు కాదని, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారని ఆయన తెలిపారు. ఈ ఆసుపత్రిలో 2020లో లివర్ వ్యాధిగ్రస్తులు ఇన్ పేషెంట్లుగా 8 మంది చేరగా 1,303 మంది ఔట్ పేషెంట్లుగా చికిత్స చేయించు కున్నారని, 2021లో 116 మంది ఇన్ పేషెంట్లు ఉంటే 3,142 మంది చికిత్స చేయించుకున్నారని, 2022లో 167 మంది చేరితే 3,961 మంది ఔట్ పేషెంట్లుగా చికిత్స చేయించు కున్నారని 2023లో 193 మంది చేరితే 2,394 మంది చికిత్స చేయించుకున్నారని 2024లో 345 మంది ఆసుపత్రిలో చేరితే 4,631 మంది చికిత్స పొందారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఆసుపత్రిలో చేరడం అంటే లివర్ పూర్తిగా చెడిపోయిన వారని ఆయన అన్నారు. జగన్ జమానాలో ఛీప్ లిక్కర్‌కు బానిసలై ఎంతోమంది లివర్ చెడిపోయి ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారు. 2025లో 109 మంది ఆసుపత్రిలో చేరితే, 1800 మంది చికిత్స చేయించుకున్నారని ఆయన చెప్పారు. 30 సంవత్సరాలుగా తాగుతున్నవారికి కూడా ఎప్పుడూ లివర్ చెడిపోలేదని, ఈ పాపం జగన్ దేనని ఆయన మండిపడ్డారు. స్పిరిట్, కల్తీ మద్యం అమ్మకాలు ధరలు పెంచి మరీ అమ్మారని, ఇది తాగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, మహిళల ఉసురు తగిలి 11 సీట్లకు పరిమితమైనా జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదని ఆయన ధ్వజమెత్తారు.

# చంద్రబాబు చిత్రపటానికి

# నూర్ భాషా / దూదేకుల సంఘాల పాలాభిషేకం




ప్రత్తిపాడు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం నూర్ భాషా /దూదేకుల ఆర్థిక సంస్థను నెలకొల్పుతూ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి దూదేకుల సంఘాలు పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో హెచ్ఆర్డి నెంబర్ ఎస్సీ సాహెబ్ సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... ఇప్పటివరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధీనంలో ఉన్న ఏపీ నూర్ భాషా / దూదేకుల సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ స్థానంలో కొత్తగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా / దూదేకుల ఆర్థిక సంస్థను నెలకొల్పుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. ఈ రాష్ట్రంలో 20 లక్షల పైచిలుకు దూదేకుల సామాజిక వర్గానికి ఆర్థిక స్వావలంబన చేకూర్చే విధంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబునాయుడు అమలు చేశారని అన్నారు. రాష్ట్రంలో నూర్ భాషా / దూదేకుల కులస్తులు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారనడంలో ఏమాత్రం సందేహం లేదని, ప్రభుత్వ తాజా నిర్ణయం ఆ కులానికి ఖచ్చితంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తుందని అన్నారు.

**రూ.100 కోట్లతో దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాం : ఎస్సీ సాహెబ్**

స్టేట్ హెచ్ఆర్డి నెంబర్ ఎస్సీ సాహెబ్ మాట్లాడుతూ... నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని... కృతజ్ఞతగా రాష్ట్ర మొత్తం చంద్రబాబునాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేయాలని పిలుపునిచ్చామని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ నెలకొల్పి రాష్ట్రంలో ఉన్న దూదేకుల వారికి నేను అండగా ఉంటాను సామాజికంగా ఆర్థికంగా వారిని బలోపేతం చేస్తానని అని చాలాసార్లు చెప్పారు. ఇప్పుడు ఆయన చేసి చూపించారు. ఈ ఫైనాన్స్ కార్పొరేషన్‌కి 100 కోట్ల రూపాయలు ఫండ్ కూడా ఇస్తానని ఆయన చాలాసార్లు ఎన్నికల ముందు చెప్పటం జరిగింది. త్వరలోనే 100 కోట్ల రూపాయలతో దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్‌ని కూటమి ప్రభుత్వ హయాంలో నెలకొల్పుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ షకూర్, అబ్దుల్ రహీం, మస్తాన్ వలి, మస్తాన్, నబి, జానీ భాష తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వ్యాపార రంగం పుంజుకుంది : ఎంపీ కేశినేని

విజయవాడ (చైతన్యరథం): గత ప్రభుత్వంలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి భయపడే పరిస్థితి వుండేది.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో వ్యాపార రంగం పుంజుకుంది. రాష్ట్రం అభివృద్ధి పథం వైపు పయనిస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ ఆవరణలో కాళీమాత గుడి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ శిరిడి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ఈ హోటల్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ శిరిడి క్యాంటీన్ ప్రొపరేటర్ దస్తగిరి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ప్రముఖ వ్యాపారవేత్త కోగంటి సత్యం, మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణ,మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్,క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యెదుపాటి రామయ్య, కో క్లస్టర్ పేరబత్తుని రమణ, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, చిన్న సుబ్బయ్య, టీడీపీ నాయకులు లుక్కా సాయిరామ్ గౌడ్, నాగోతి రామారావులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.14.30 లక్షల ఎల్ఓసిలు, చెక్కులను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రోగుల కుటుంబ సభ్యులకు అందజేశారు. గన్నవరం మండలం తెంపల్లి గ్రామానికి చెందిన మెరుగుమాల రంగమ్మకు రూ.2.50 లక్షలు, బుద్ధవరం గ్రామానికి చెందిన తాడిశెట్టి పల్లవికి లక్ష రూపాయలు, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామానికి చెందిన పుంద్రోతు వాన్స్‌కు రూ.8లక్షలు, బాపులపాడు మండలం ఏ సీతారాంపురం గ్రామానికి చెందిన ములుగు మాటి ఏవంత్‌కు రూ.80వేలు, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన తంగళ్ళమూడి ప్రేమ్ చంద్‌కు రూ.2లక్షలు చొప్పున వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసిలు, చెక్కులు మంజూరు కాగా శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు వీటిని రోగుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి వరమని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పేద రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆసరా

పాతపట్నం (చైతన్యరథం): పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తోందని ఎమ్మెల్యే మామిడిగోవిందరావు తెలిపారు. పాతపట్నంలోని శివశంకర్ కాలనీకి చెందిన బోనెల కార్తీక్‌కు కిడ్నీమార్పిడికి వైద్యఖర్చుల నిమిత్తం తండ్రి లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే చొరవచూపి సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించారు. ఈనేపథ్యంలో పాతపట్నంలోని క్యాంపు కార్యాలయంలో కార్తీక్ తండ్రి లక్ష్మీనారాయణకు రూ.2.56లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుఅందజేశారు. కార్యక్రమంలో నాయకులు పైల బాబ్జీ, సతీష్ శివాల చిన్నయ్య, దుర్గాప్రసాద్, నందిగామ ఆనందరావు, సన్యాసిరావు, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో ఒక్కో రైతు కుటుంబానికి రూ.లక్ష సాయం: చీఫ్ విప్ జీవీ

**●అట్టహాసంగా అంగలూరు సహకార సంఘం ఛైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారం**



వినుకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిన అన్నదాత సుఖీభవ ద్వారా అయిదేళ్లలో ఒక్కో రైతు కుటుంబానికి అయిదేళ్లలో రూ.లక్ష చొప్పున సాయం అందించనున్న రాష్ట్రంగా ఏపీ నిలబోతోందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. త్వరలోనే కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతుల ఖాతాల్లో ఈ ఏడాది నిధులు జమ చేయనున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.12,500 ఇస్తే ఎన్డీఏ ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తుందన్నారు. ఈపూరు మండలం అంగలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఛైర్మన్‌గా తిరుమలశెట్టి బాలయ్య, సభ్యులుగా పాశం యలమంద, రామాంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ రైతులకు మెరుగైన సేవలు అందించి ఆదుకోవాలని నూతన పాలకవర్గానికి సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వినుకొండ నియోజకవర్గానికి చెందిన మక్కెన మల్లికార్జునరావు డీసీసీబీ ఛైర్మన్‌గా ఉన్నారని, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నియోజకవర్గాలకు వందశాతం మేలు జరిగితే, వినుకొండ నియోజకవర్గానికి 200% మేలు జరుగుతుందన్నారు. రైతులకు కొండంత అండగా నిలబడటమే ప్రభుత్వ ఆశయంగా ముందుకు వెళ్తున్నామని, అందుకే అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఐదేళ్లలో ఒక్కో రైతు కుటుంబానికి రూ.లక్ష సాయం అందబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశీను రాయల్ పాల్గొన్నారు.

# వేమూరులో నక్కా ఆనందబాబు తొలిఅడుగు కార్యక్రమం



వేమూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లూరు మండలం క్రాప గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కరపత్రాల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మై టీడీపీ యాప్ ద్వారా కార్యక్రమాన్ని అప్డేట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాం

**కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు, వారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు ఏటి అగ్రహారం శ్రీరామ్ నగర్‌లో ఉన్న సచివాలయ భవనంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని మాధవి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాత ప్రభుత్వమని, మహిళా సాధికారత కోసం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. దేశంలోనే తొలిసారి డ్వాక్రా సంఘాలు స్థాపించి, మహిళలకు చంద్రబాబునాయుడు చేయూతనందించారని, నేడు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, శిక్షణ అనంతరం వారందరు ఒక బృందంలా ఏర్పడి ఒక సూక్ష్మతరహా పరిశ్రమ స్థాపించేలాగా చొరవ తీసుకుంటామని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుందని, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సుమారు రూ.6,000 విలువైన కుట్టు మిషన్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపారరంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

**రూ.61.51 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఒకే రోజు 43 మంది లబ్ధిదారులకు రూ.61,51,336 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అడిగి వెంటనే సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి నారా చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలకు కేంద్రంగా గుడివాడను నిలుపుతాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

**●ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి షటిల్ అండ్ చెస్ పోటీలు ప్రారంభం**



గుడివాడ (చైతన్యరథం): క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. క్రీడలకు కేంద్రంగా గుడివాడను నిలుపుతామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా స్టేడియంలో క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కటారి శ్రీనివాసరావు మెమోరియల్ కృష్ణ డిస్ట్రిక్ట్ షటిల్ టోర్నమెంట్ అండ్ గుడివాడ స్కూల్ చెస్ పోటీలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం షటిల్, ఆడుతూ.... క్రీడాకారులను ఎమ్మెల్యే రాము ఉత్సాహపరిచారు. ముందుగా స్వర్గీయ కటారి శ్రీనివాసరావు చిత్రపటానికి ఎమ్మెల్యే రాము, అధికార ప్రముఖులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు... మహిళల పిడే ప్రపంచ చెస్ కప్ ఫైనల్స్ కు భారత్ కు ఇద్దరు క్రీడాకారులు చేరుకోవడం గొప్ప విషయమని, ఫైనల్స్ కు చేరిన వారిలో ఒక గుడివాడకు చెందిన కోనేరు హంపి కావడం తెలుగు వారందరికీ గర్వకారణం అని ఆయన అన్నారు. వారిని నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. చెస్ మరియు షటిల్ పోటీల్లో ప్రపంచ స్థాయిలో తెలుగువారు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. గెలుపు ఓటములను పక్కనపెట్టి పోటీల్లో పాల్గొనడం ప్రధానంగా ప్రతి క్రీడాకారుడు భావించాలన్నారు. ప్రయత్నం చేసే ప్రతి వ్యక్తికి విజయం తప్పక లభిస్తుందని... పోటీల్లో పాల్గొనకపోవడమే ఓటమికంటే బాధపడాల్సిన విషయమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా క్రీడల అభివృద్ధికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. గొప్ప వ్యక్తుల పేర్లపై పోటీలు నిర్వహించడం మంచి విషయమని పేర్కొన్న ఎమ్మెల్యే రాము... నేడు పోటీల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు.

# ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వానికి సహకరించండి : ప్రత్తిపాటి

**●నాదెండ్ల మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**



చిలకలూరిపేట (చైతన్యరథం): చంద్రబాబు అనుభవం.. అవగాహనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న గట్టి నమ్మకంతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారని, ఒకే ప్రభుత్వం.. ఒకే నాయకుడు అధికారంలో ఉంటే ప్రజలు ఆర్థికంగా బలపడటంతో పాటు.. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ఆయన నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో పర్యటించారు. జోరువర్షంలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రత్తిపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించి.. వారికి మేలుచేయాలని చంద్రబాబు తపన పడుతుంటే.. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి జగన్‌ను గెలిపించినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అమరావతి.. పోలవరం నిర్మాణాలు, రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గమనించి, తమ బిడ్డల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, అభివృద్ధి కోసం ఆయన పడుతున్న ఆరాటాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**జగన్ వెయ్యి పెంచేందుకు ఐదేళ్లు పెంచితే.. చంద్రబాబు ఒకేసారి పెంచి, మాట నిలబెట్టుకున్నారు**

ఒక్క సాతులూరులోనే నెలకు రూ.47లక్షల పింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్న ప్రత్తిపాటి... రూ.1000 పింఛన్ పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు ఒకేసారి వెయ్యి పెంచి, పింఛన్ల సొమ్ము మొత్తం ఒకేసారి అందించారన్నారు. తల్లికి వందనం సాయం తన నలుగురు బిడ్డలకు ఇచ్చారని ఒక తల్లి చెప్పిందని, ఆమె కళ్లల్లో సంతోషం చూశాక చాలా ఆనందం కలిగిందన్నారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతులకు రూ.20వేల ఆర్థిక సాయం అందనుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుందని, తర్వాత నిరుద్యోగ భృతి అందివ్వడంతో ప్రభుత్వ హామీలు అన్ని అమలయినట్లేనన్నారు. ఆడబిడ్డ నిధి హామీని కూడా ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని.. ఆర్థిక సమస్యల వల్ల పీ-4 ద్వారా అమలుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్ మోహన్, కందుల రమణ, గట్టినేని రమేష్, ఇనగంటి జగదీష్, వెంకటరామిరెడ్డి, భాస్కరరెడ్డి, కొండా రెడ్డి, ప్రకాశం, శోభారాణి, నర్నే కోటయ్యస్వామి, జంపని వసంతరావు, నార్నె శ్రీనివాసరావు, కమ్మ శ్రీనివాసరావు తదితరులున్నారు.

# పెట్టుబడులకు స్వర్గధామిగా మారిన స్వర్ణాంధ్రప్రదేశ్

**●రాష్ట్రానికి పెట్టుబడులు వరద... ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసక విధానాల కారణంగా దారి తప్పిన పారిశ్రామిక రంగాన్ని గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం ప్రారంభమయ్యిందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ అడుగులు వేస్తుందన్నారు. ఏడాదిలోనే లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందనున్నాయన్నారు. గత ప్రభుత్వం భోగస్ సమ్మిట్లతో కాలయాపన చేసిందని మండిపడ్డారు. కానీ కూటమి ప్రభుత్వం భోగస్లను డస్ట్ బిన్లో వేసి ఆపరేషన్ ఆకర్ష్‌కు పిలుపునిచ్చిందన్నారు. దాంతో పెట్టుబడులు పెట్టేందుకు జంకిన పారిశ్రామికవేత్తలు సైతం నేడు రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గత ప్రభుత్వం వేధింపులతో రాష్ట్రం నుంచి తరలిపోయిన అశోక్ లే ల్యాండ్, లులు గ్రూప్ వంటి ప్రఖ్యాత కంపెనీలు తిరిగి రాష్ట్రానికి వచ్చి కార్యకలాపాలు మొదలుపెట్టాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ అమెరికా, ముంబై, బెంగళూరు వంటి ప్రాంతాల్లో పర్యటించి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అణువైన వాతావరణం గురించి వివరించి వారిని మన రాష్ట్రానికి ఆహ్వానించారన్నారు. ఆర్థిక లోపంతో కూరుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడాలంటే పారిశ్రామికాభివృద్ధితోనే సాధ్యమని మరోసారి సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ దిశగా చంద్రబాబు నేతృత్వంలోనే పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ శాఖ పని చేస్తుందన్నారు.

## బాపట్ల సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన



బాపట్ల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కొత్తనందాపాలెం గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ముందుగా ఐదరపేట నుండి కొత్త నందాయపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త నందాయపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన లభించింది. అక్క చెల్లెమ్మలు, ప్రజలు ఎదురొచ్చి పూలమాలు వేసి హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో సాదరంగా ఆహ్వానించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో ప్రభుత్వంపై తమకున్న నమ్మకాన్ని చాటి చెప్పారు. గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమం వివరాలు తెలియజేసి కరపత్రాలను పంపిణి చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పర్చూరు "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల



పర్చూరు (చైతన్యరథం): బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. శుక్రవారం పర్చూరు శాసనసభ్యులు సాంబశివరావుతో పాటు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఇందులో భాగంగా గ్రామంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని మంత్రి, ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. అనంతరం సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి, ఎమ్మెల్యే వివరించారు. అనంతరం మార్కెట్ యార్డుని తనిఖీ చేసి, నాగులపాలెం వద్ద నాయకులు, ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం కావడంతో స్థానిక టీడీపీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి : ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య



చీరాల (చైతన్యరథం): చీరాల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నియోజకవర్గం శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నిర్వహించారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని కొండయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రతిఒక్కరి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. రానున్న రోజులలో అని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. తాను చేపట్టిన ఈ ప్రజాదార్బర్‌కు 210 అర్జీలు వచ్చాయని, అందులో పెన్షన్ 40 అర్జీలు, ఇళ్ల స్థలాల 170 అర్జీలు ఉన్నాయని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారుల్ని నియమిస్తూ ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, వేటపాలెం మండల మహిళా అధ్యక్షురాలు యర్రా శివనాగమల్లేశ్వరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కంకణం కట్టుకుంది

**●సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో, మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



ఉదయగిరి (చైతన్యరథం): ప్రశాంతతకు మారుపేరైన తెలుగు రాష్ట్రాలలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కంకణం కట్టుకుందని, సమాచార మరియు హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల కేంద్రంలోని వింజమూరు పట్టణం యాదవ్ బజార్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తో కలిసి సమాచార మరియు హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. అనంతం యాదవ బజార్ నందు ప్రతి గడపకు వెళ్లి వారితో సన్నిహితంగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. వారి వద్ద నుండి సమాధానాన్ని రాబట్టారు. మహిళలు వృద్ధులు పెద్దలు అందరూ ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆనందంగా మాట్లాడారు. టెక్నికల్ ప్రాబ్లం వల్ల పథకాలు అందని లబ్ధిదారులు, పథకాలు అందలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సరి చేసుకుంటే సంక్షేమ పథకాలు అందుతాయని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ... వైసిపి నాయకులు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని వీటిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లక్ష కోట్లు పెట్టుబడులే లక్ష్యంగా పరిశ్రమలు స్థాపించి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే  పదివేలలక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. బాబు బ్రాండ్ తోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఆ బూసి మళ్లీ అధికారంలోకి రాదని, ముఖ్యమంత్రి చెప్తున్నారంటే, పెట్టుబడుదారులు ఎంత భయపడ్డారు అర్థం చేసుకోవాలన్నారు. బటన్ నొక్కడం తప్పితే ఏ పని చేయని వైసీపీ ప్రభుత్వం, ఏమి చేయలేక రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. గంజాయి, బంగాకు, పరామర్శించడానికి వెళ్లి, ఒకరిని పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి నేరుగా పంచాయతీకి నిధులను అప్పగించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో, పంచాయతీ నిధులను పక్కదారి పట్టించారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పాటు, అమరావతి నిర్మాణం, పరిశ్రమల స్థాపనకు, కృషి చేస్తుందని, ఇలాంటి ప్రభుత్వానికి అందరూ అండదండగా నిలవాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, దీనిని సహించని వైసిపి నాయకులు, రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రజలు దీనిని తిప్పి కొట్టాలని కోరారు.

## జగన్ జైలుకెళ్లడం తప్పదు : ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పాణ్యం (చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసులో మాజీ సీఎం వైఎస్ జగన త్వరలో జైలుకెళ్లడం తప్పదని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండలంలోని పాలకొలను, కొమరోలు, చింతలపల్లె గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ ఏడాది కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. గౌరు చరిత మాట్లాడుతూ సిట్టింగ్ ఎంపీ మిథునరెడ్డి కేంద్రంగా జరిగిన భారీ కుంభకోణంలో అసలు సూత్రదా రులు, పాత్రదారులు భాగస్వాములు ఎవరూ కూడా చట్టం నుంచి తప్పించు కోలేరన్నారు. రూ.వేల కోట్ల సొమ్ము అంతిమ లబ్ధిదారు తాడేపల్లె ప్యాలెస్ యజమానే అని ప్రత్యేక దర్యాప్తు బృందం ఆధారాలతో రుజు వు చేయబోతుం దన్నారు. జగనరెడ్డితోపాటు ఎవరైతే ఉన్నారో వారందరూ జైలు ఊచలు లెక్కించక తప్పదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నింటీనీ అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, సర్పంచలు చదువుల సుజాతమ్మ, వెంకటరమణ, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఉపాధ్య క్షుడు మోహన రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ ముంతాజ్ భేగం, నాయకులు విశ్వేశ్వరరెడ్డి, చదువుల సుధాకర్ రెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, చంద్ర పెద్దస్వామి, భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, నాగ మల్లేష్, కాకి దేవేంద్ర, రామమద్దిలేటి పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



కడప (చైతన్యరథం): సంక్షేమ పథకాలు అందించ డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డీసీసీ బ్యాంకు చైర్మన మంచూరి సూర్యనారాయ ణరెడ్డి తెలిపారు. అట్లూరు మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు ఉప్పుటూరు కాలనీలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు అరవ శ్రీనివాసులరెడ్డి, మండల ఇన్‌ఛార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, సొసైటీ డైరెక్టరు పాటూరు రాధాక్రిష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వరికుంట సర్పంచ రమణయ్య, అట్లూరు మాజీ సర్పంచ నరసింహులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉలవపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు**

మండల పరిధిలోని ఉలవపల్లె గ్రామంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేష్‌రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడు గు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయీ బ్రాహ్మణ కడప పార్ల మెంటు అధ్యక్షుడు గజ్జల గోవిందు తదితరులు పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి సిద్ధార్థ రాయల్, కార్యనిర్వాహక కార్యదర్శి రామాంజనేయరెడ్డి, జమ్మలమడుగు అధ్యక్షులు మహేశ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్న రాష్ట్రం

కోడూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో కోడూరు నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని కుడా చైర్మన ముక్కా రూపానందరెడ్డి అన్నారు. పట్టణంలోని ఒంటెల సిద్ధయ్య కాంప్లెక్స్ వద్ద రూ.26 లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్డును ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీనగర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోడూరు మండలంలో రూ.60 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.

## రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి : మంత్రి వాసంశెట్టి సుభాష్



డోన్ (చైతన్యరథం): రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామం వద్ద పత్తికొండ, డోన్ నియోజకవర్గం పరిధిలోని 68 చెరువులకు హంద్రీనీవా నుండి మోటర్లు ఆన్ చేసి నీళ్లు వదిలారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్ కుమార్, కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... మాజీ ఉప ముఖ్యమంత్రి కే.ఈ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 2018-19లో పత్తికొండ, ఆలూరు, డోన్‌కి సంబంధించిన 68 చెరువులు నింపే కార్యక్రమంలో రూ.280 కోట్ల నిధులు ఉపయోగించి 2013-14లో 70% పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వహకంతో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఎలా అవినీతి చేయాలి? ఎలా దోచుకోవాలి? ఎలా దాచుకోవాలి? అనే తప్పా... రైతుల గురించి ఆలోచించి చిత్తశుద్ధితో పనిచేయని చేతకాని ప్రభుత్వమని మండిపడ్డారు. పత్తికొండ నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయలతో సీసీరోడ్లు, డ్రైనేజీలు సంవత్సరం కాలంలోనే నిర్మించామని, ఎస్సీ హాస్టల్ ఆధునికరణ కోసం మూడున్నర కోట్లు ఖర్చుతో నిర్మాణం చేపట్టం జరిగిందన్నారు. గత వైసీపీ సైకో పాలనలో అమ్మఒడి బటన్ నొక్కి అర్హులందరికీ పడకుండా కొంతమందికే ఇచ్చారని, ఆ డబ్బును కూడా నాన్న బుడ్డిలో దోచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ తల్లికివందనం ఇంట్లో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి అందించడం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నిత్యం దుష్ప్రచారం చేస్తుందని, పూర్తిగా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కూటమి ఏడాది పాలనలో రూ.6 లక్షల కోట్ల మేర పెట్టుబడులు సాధించడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రానికి వెల్లువలా వస్తున్న పెట్టుబడులను చూసి ఓర్వలేని జగన్... భాస్కర్ అనే సాఫ్ట్వేర్ వ్యక్తితో 200 మెయిల్స్ పంపించి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే సాగిన వైసీపీ పాలనలో నాడు కల్తీ మద్యం సరఫరా చేసి 30 వేల మంది ప్రాణాలతో చెలగాటం ఆడారని, ఆ పాపమే నేడు వారిని వెంటాడుతుందన్నారు. వైసీపీ కల్తీ మద్యానికి అలవాటు పడిన వైసీపీ నాయకులు ఇంకా భ్రమల్లోనే బ్రతుకుతున్నారని... నాడు వైనాట్ 175 అంటూ బీరాలు పలికిన వైసీపీ... 2024 ఎన్నికల్లో ఘోరంగా 11 సీట్లకే పరిమితమైయారని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని లేదంటే ఈసారి ఒక్క సీటు కూడా రాదన్నారు. అసెంబ్లీ గేటు కూడా ముట్టనీయం, మా చిటికెనవేలు బొచ్చు కూడా పీకనివ్వం అంటూ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గురించి నాడు వైసీపీ నాయకులు హేళగా మాట్లాడారని... ఎన్నికల్లో ప్రజలే వైసీపీ నాయకుల నెత్తిపై ఉన్న బొచ్చును పీకి 11 వెంట్రుకలు మాత్రమే ఉంచారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులేస్తుందని, రాబోయే రోజుల్లో మరింత సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ అభివృద్ధి - ప్రతి గడపకూ భరోసా : ఎమ్మెల్యే బొగ్గుల

కోడుమూరు (చైతన్యరథం): ప్రతి ఇంటికీ అభివృద్ధి- ప్రతి గడపకూ భరోసా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వ్యాఖ్యానించారు. శుక్రవారం కర్నూలు మండలం తాండ్రపాడు గ్రామంలో “సుపరిపాలనలో - తొలి అడుగు” కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ, గ్రామస్తుల సమస్యలను నేరుగా స్వీకరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల వంటింటి కష్టాలు తగ్గాయి. తల్లికి వందనం పథకం, పెరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల ముఖాల్లో ఆనందం నింపాయి. గత పాలనలో లేని పారదర్శకత, నేడు ప్రజల ఇంటి వరకూ అందుతోంది. అని అలాగే. మంచి పాలన అంటే ఇదే. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితంగా పనిచేస్తూ, గడపగడపకు వెళ్లి నమ్మకాన్ని మరింత బలంగా మారుస్తున్నాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు. గ్రామంలో ఉన్న నీటి సమస్య, కాలువలు మరియు రోడ్డు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన వల్లే నేడు రాష్ట్రానికి ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజా సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కర్నూలు మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



కడప (చైతన్యరథం): ప్రజా సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అద్భుతంగా ఉందని ప్రజలే చెబుతున్నారని ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 2వ డివిజన్ ఉక్కాయిపల్లిలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు, కొత్తగా ఏర్పాటు చేసిన బోరు నీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించం జరిగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధి లక్ష్యాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను నేరుగా విని పరిష్కారానికి కృషి చేస్తూనే, ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్న అవగాహన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజగోపాల్ రెడ్డి, బోధి ఇన్‌ఛార్జులు కృష్ణయ్య, సిసింద్రీ శ్రీధర్, నానాపల్లి నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, ఉక్కాయిపల్లి రాజు, శ్రీనివాస్ యాదవ్, మురళి, చంటయ్య, మదన్, రమేష్ బాబు, నాగరాజు, సూరి తదితర నాయకులు పాల్గొన్నారు.



## 5.11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద ఎమ్మెల్యే పరిటాల సునీత సాయం అందించారు. వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో 7 మందికి ఐదు లక్షల 11 వేల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇది తమకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య శ్రీ వర్తించని వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతుంటారన్నారు. ఇలాంటి వారికి కూడా అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు.

**నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహమే నన్ను ఇంత దూరం తీసుకొచ్చింది**

ఆరోజు నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహం సహకారమే నన్ను ఇంత దూరం తీసుకొచ్చిందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే సునీత తండ్రి ధర్మవరపు కొండన్న వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఘాట్ వద్ద ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే వరకు విశ్రమించం : పరిటా శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే వరకు విశ్రమించమని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా పరిటాల శ్రీరామ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించగా.. కార్యక్రమాన్ని అందరికంటే ముందుగా పూర్తి చేసిన శ్రీరామ్.. ఆ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు మరో కొత్త ఆలోచన చేశారు. మీ సమస్య-మా బాధ్యత అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధర్మవరం పట్టణంలోని శివానగర్, కేశవ నగర్లలో ఈ కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించారు. ముందుగా పరిటాల శ్రీరామ్ శివానగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. కేశవ నగర్‌లో కూడా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించాలని పరిటాల శ్రీరామ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తమ దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని... వాటి పరిష్కారానికి కచ్చితంగా తాము కృషి చేయాల్సిన బాధ్యత ఉందని భావించామన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరించి వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. గతంలో గ్రీవెన్స్‌లు ఉన్నప్పటికీ కూడా అధికారులపై పూర్తి బాధ్యత పెడుతున్నారన్నారు. ప్రతిరోజు అధికారులకు వచ్చే సమస్యల వలన అవి మరుగున పడే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రజల నుంచి ప్రతి ఫిర్యాదుకు స్థానికంగా ఉండే నాయకులు బాధ్యతలు తీసుకొని అవి పరిష్కారమయ్యేవరకు చూస్తారన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యేవి స్థానికంగానే చూస్తామన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాల్సిన వాటి గురించి ఒక ప్రణాళిక ప్రకారం పని చేస్తామని వివరించారు. ఇప్పటి వరకు పింఛన్ల సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు చెప్పారు. మరోవైపు అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి కానీ, జగన్‌మోహన్‌రెడ్డికి కానీ లేదన్నారు. అసలు ఏడాదిలో అమరావతిలో ఎలాంటి అభివృద్ధి జరిగిందన్నది వారి ఎమ్మెల్యేలతో కలిసి ఒక టూర్ ఏర్పాటు చేసుకుంటే తెలుస్తుందన్నారు. దానిని సాక్షి టీవీలో లైవ్ కూడా కవర్ చేస్తే ఇంకా బాగుంటుందన్నారు. ఏడాది కాలంలో అమరావతిలో ఎంతో అభివృద్ధి జరిగిందని... అది వారు అక్కడికి వెళ్లి చూస్తేనే అర్థమవుతుందని శ్రీరామ్ సూచించారు.

# 28 నుంచి సజావుగా లోక్‌సభ

- ప్రతిపక్షాల నిరసనలకు బ్రేక్
- స్పీకర్ సమక్షంలో జరిగిన అఖిలపక్ష భేటీలో అంగీకారం



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటినుంచి విపక్షాల నిరసనలతో ఉభయ సభలు స్తంభిస్తూనే ఉన్నాయి. బీహార్‌లో ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు ప్రతిరోజూ ఆందోళన చేస్తుండటంతో సభలు వరుసగా వాయిదా పడుతున్నాయి. శుక్రవారం కూడా ఉభయసభల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో లోక్‌సభ వాయిదా అనంతరం స్పీకర్ ఓం బిర్లా తన ఛాంబర్ లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, లోక్‌సలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పలు రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా సభ్యులంతా సహకరించాలని స్పీకర్ కోరారు. సోమవరం నుంచి సభా కార్యక్రమాలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు సభ్యులంతా సహకరించాలని స్పీకర్ కోరారు. గత ఐదు రోజులుగా సభ పదపదే వాయిదా పడుతుండటంతో స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన ప్రశ్నోత్తరాల సమయం ప్రాధాన్యతను గుర్తించాలని కోరారు.

జూలై 21న పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి విపక్షాలు పలు అశాంలపై చర్చించాలని పట్టుబడుతున్నాయి. బీహార్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), ఇండియా-పాకిస్థాన్ కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు, పహల్గాం ఉగ్రదాడి సహా పలు అంశాలు అధికార, విపక్షాల మధ్య వాగ్వాదానికి దారితీయడంతో చర్చా కార్యక్రమాలకు అంతరాయం కలుగుతూ వచ్చింది.

కాగా, సోమవారం నుంచి ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిపేందుకు కేంద్రం అంగీకరించింది. దీనిపై ప్రతిపక్షాలు లేవనెత్తిన కొన్ని డిమాండ్లపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. కేంద్రం, ప్రతిపక్ష నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరడంతో వచ్చే సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా జరగనున్నట్లు తెలుస్తోంది.

విపక్షాల డిమాండ్ మేరకు ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ఒక్కో సభలో మొత్తంగా 16 గంటల సమయం కేటాయించారు. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తిరిగొచ్చిన తర్వాత.. 28న దిగువ సభలో, మరుసటిరోజు ఎగువసభలో చర్చ ప్రారంభం కానుంది. చర్చకు మోదీ సమాధానం ఇస్తారా, లేదా అనేది ఇంకా. తేలకపోయినా.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విదేశాలకూ మరోసారి స్పష్టం చేసేలా ఆయన మాట్లాడే అవకాశం ఉందని బీజేపీ సీనియర్ నేత ఒకరు వెల్లడించారు.

## ఒడిశాలో మరో అడవిదొంగ

- ఫారెస్ట్ అధికారి నివాసంలో గుట్టలుగా నోట్ల కట్టలు, భారీగా బంగారం



భువనేశ్వర్: ఒడిశాలో అడవిదొంగలు ఒక్కొరి తరువాత ఒకరు బయటపడుతున్నారు. ఇటీవల ఒడిశాకు చెందిన ఓ అటవీశాఖ అధికారి, ఆయన కుటుంబ సభ్యుల పేరిట 115ప్లాట్లు రిజిస్టరై ఉన్నట్లు వెలుగులోకి వచ్చి తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. దానిని మర్చిపోక ముందే ఇదే తరహా ఘటన మరొకటి అదే రాష్ట్రంలో బయటపడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు భారీగా నగదుతోపాటు బంగారం స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు 16 బంగారు నాణేలు (ఒక్కొక్కటి 10గ్రా), రూ.1.44కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జయపుర ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులునిర్వర్తించేవారు.ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జయపురలో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలుగుట్టలుగా నగదు బయట పడుతుండటంతో...లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు,భువనేశ్వర్లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53ప్లాట్లు,ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు రిజిస్టర్ అయినట్లు గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

## మన సైన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే: సీడీఎస్



న్యూఢిల్లీ: పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి లక్ష్యంగా భారత్ చేపట్టిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' భవిష్యత్‌లోనూ కొనసాగుతుందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. అవతలి వైపు నుంచి ఎలాంటి దుందుడుకు చర్యలు ఎదురైనా సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు బలగాలు సర్వవేళలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఢిల్లీలో శుక్రవారంనాడు జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ యుద్ధాల గతి మారిపోతోందని పేర్కొన్నారు. మనం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ యుగంలో ఉన్నామని, యుద్ధాల గతి మారిపోయిందని సీడీఎస్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆయుధాలు, టెక్నాలజీ పరిజ్ఞానం గురించి మిలటరీ పూర్తిగా అప్‌డేట్ కావాలని అభిప్రాయపడ్డారు. వార్‌ఫేర్, టాక్టికల్, ఆపరేషనల్ అండ్ స్ట్రాటజిక్.. మూడు స్థాయిల్లోనూ వారియర్లు మాస్టర్లు కావాలన్నారు. ఆయుధాలు, శాస్త్ర (నాలెడ్జ్) రెండిటిపైనా మిలటరీకి అవగాహనకు అవసరమని చెప్పారు.

యుద్ధంలో రన్నర్-అప్‌అంటూ ఉండరని తాను గతంలో కూడా చెప్పానని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, ఇందుకు తగ్గట్టుగా బలగాలు పూర్తి సన్నద్ధతతో ఉండాలన్నారు. అందుకే సైన్యాలు అప్రమత్తంగా ఉంటూ.. ఏ క్షణమైనా ఆపరేషన్లు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. దీనికి ఆపరేషన్ సిందూర్‌నే ఆయన ఉదాహరణగా చూపారు. భారత మిలిటరీకి భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్ వారియర్స్, టెక్నాలజీ వారియర్స్, స్కాలర్ వారియర్స్ అవసరం చాలా ఉందని చెప్పారు. మారుతున్న పరిణామాల ఆధారంగా.. భవిష్యత్తు సైనికులు ఈ మూడు నైపుణ్యాల కలబోతగా ఉంటారని పేర్కొన్నారు. సైనిక దళాల్లో జరుగుతున్న మార్పుల మూడో విప్లవం కీలక దశలో మనం ఉన్నట్లు వెల్లడించారు. దానిని తాను కన్వర్జెన్సీ యుద్ధంగా అభివర్ణిస్తానన్నారు. ఇది కైనటిక్, నాన్-కైనటిక్ మిశ్రమంగా ఉంటుందన్నారు.

ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలో రావల్పిండి, పీవోకే సహా పలు ప్రాంతాల్లోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇందుకు బదులుగా మే 8,9,10 తేదీల్లో భారత మిలటరీ స్థావరాలపై డ్రోన్లు, క్షిపణలుపై దాడులకు పాక్ తెగబడింది. వీటిని భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణకు మే 10న పాక్ ప్రతిపాదన చేయడంతో భారత్ అంగీకరించింది. భారత్ దాడుల్లో పాకిస్థాన్‌కు చెందిన ఆరుకు పైగా వైమానిక స్థావరాలు కూడా ధ్వంసం అయ్యాయి. కొన్ని చోట్ల రెండు నెలలు దాటినా వాటి మరమ్మతులు ఇప్పటికీ పూర్తికాలేదు.

## నా కుమారుడి మృతిపై అనుమానాలున్నాయి

- సోనా కామ్‌స్టార్ సంస్థ ఛైర్మన్ సంజయ్ కపూర్ తల్లి రాణీకపూర్



ముంబయి: ప్రముఖ పారిశ్రామికవేత్త, సోనా కామ్‌స్టార్ సంస్థ ఛైర్మన్ సంజయ్ కపూర్ మృతిపై ఆయన తల్లి రాణీకపూర్ అనుమానాలు వ్యక్తం చేశారు. గత నెలలో లండన్‌లో పోలో ఆడుతూ సంజయ్ కపూర్ గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై తల్లి రాణీకపూర్ తాజాగా అనుమానాలు వ్యక్తం చేశారు. శుక్రవారం సోనా కామ్‌స్టార్ వార్షిక సర్వసభ్య సమావేశం వేళ.. ఆ సంస్థకు, సెబీకి రాసిన లేఖలో సంచలన ఆరోపణలు చేశారు. ఇది కేవలం గుండెపోటు మాత్రమేనని కొట్టిపారేయడం ఎంతో బాధిస్తోందన్నారు. మీడియాలో వచ్చే వార్తలకు, జరిగిన ఘటనకు మధ్య పొంతన కుదరడంలేదు. నిజం బయటకు వచ్చేవరకు నా పోరాటం కొనసాగుతుంది. నా కుమారుడు చనిపోయిన దుఃఖంలో నేనుంటే నాతో కొన్ని కాగితాలపై బలవంతంగా సంతకాలు చేయించారు. అవి ఏం కాగితాలని ఎన్నిసార్లు అడిగినా చెప్పలేదు. నా బ్యాంకు ఖాతాలు ఏవీ వాడే పరిస్థితుల్లో ప్రస్తుతం నేను లేను. ప్రస్తుతం నేను కొంతమంది దయపై బతకాల్సిన దుస్థితిలో ఉన్నాను. నా ఒక్కగానొక్క కుమారుడు మరణించిన నెలలోపే ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మా కుటుంబ వారసత్వాన్ని లాక్కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సోనా గ్రూప్ బోర్డులోకి ఎవరినీ చేర్చుకోవడానికి నేను అనుమతించలేదని రాణీ కపూర్ తన న్యాయవాది ద్వారా ప్రకటన చేశారు.

కాగా.. లండన్‌లో పోలో ఆడుతూ గుర్రంపై ఉండగా సంజయ్ గుండెపోటుతో మరణించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆయన బాలీవుడ్ నటి కరీష్మా కపూర్ మాజీ భర్త. 2017లో ప్రియా సచ్‌దేవ్‌ను రెండో వివాహం చేసుకున్నారు. ఇక, ఈ సోనా కామ్‌స్టార్ కంపెనీ మార్కెట్ విలువ రూ. 40వేల కోట్లని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ సంస్థకు జెఫ్రె మార్క్ ఓవర్లీ కొత్త ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. అలాగే ప్రియా సచ్‌దేవ్‌ను అడిషనల్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ కంపెనీని 1997లో సంజయ్ తండ్రి సురీందర్ కపూర్ స్థాపించారు. సంప్రదాయ వాహనాలతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా విడిభాగాలు తయారు చేసి, విక్రయించే ఈ సంస్థ కార్యకలాపాలు.. మనదేశంతో పాటు చైనా మెక్సికో, సెర్బియా, అమెరికాలో కూడా విస్తరించాయి.

# విస్తరించిన స్నేహహస్తం!

- భారత ప్రధాని మోదీకి ముయిజ్జు ఆత్మీయ స్వాగతం
- మాల్దీవుల రక్షణ కార్యాలయంపై ప్రత్యక్షమైన మోదీ
- ఇరు దేశాల దౌత్యసంబంధాల మెరుగుపై విశ్వాసం



రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ మాల్దీవులకు చేరుకున్నారు. ఆయనతోపాటు కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ ఉన్నారు. ఈ నేపథ్యంలో మాల్దీవుల రక్షణ కార్యాలయంపై మోదీ ఫొటో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆదేశ రాజధాని మాలెలోని రిపబ్లిక్ స్క్వేర్ వద్ద మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు.. భారత ప్రధానికి అధికారికంగా స్వాగతం పలికారు. ఆ దేశ సైనికుల గౌరవ వందనాన్ని మోదీ స్వీకరించారు. శనివారం జరగనున్న మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా మోదీ పాల్గొంటారు. మాల్దీవుల పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రధాని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ పర్యటనతో ఇరుదేశాలు, ప్రజల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, ముయిజ్జు సమావేశమై దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

### 'చైనా ఫస్ట్' నినాదానికి స్వస్తి

మాల్దీవులు అధ్యక్షుడిగా మహ్మద్ ముయిజ్జు ఎన్నికైన మొదట్లో.. చైనా అనుకూల విధానాలు అవలంబిస్తూ.. 'ఇండియా ఔట్' నినాదాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా మాల్దీవులకు భారత్ అందిస్తున్న సైనిక సాయాన్ని వెనక్కి తీసుకోవా ల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఈ నేపథ్యంలోనే విడతలవారీగా గత మేనాటికి మాల్దీవుల్లోని భారత్ సైన్యం వెనక్కి వచ్చేసింది. అంతేకాకుండా భారత్‌తో కలిసి నిర్వహిస్తోన్న ప్రాజెక్టులనూ నిలిపివేయాలని మాల్దీవులు నిర్ణయించింది. ముయిజ్జు 'చైనా ఫస్ట్' విధానాన్ని అనుసరించారు. తర్వాత తన నిర్ణయాల ప్రభావం ముయిజ్జుకు త్వరగానే అర్థమైంది. దాంతో మనతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి మొగ్గు చూపారు. గత ఏడాది భారత పర్యటనకు వచ్చిన ఆయన.. మోదీని మాల్దీవులకు ఆహ్వానించడం తెలిసిందే.

ఇదిలావుంటే, మాల్దీవుల పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ బ్రిటన్ పర్యటన విజయవంతంగా ముగించారు. రెండు దేశాల మధ్య గురువారం చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) లాంఛనప్రాయంగా కుదిరింది. ఈ ఎఫ్‌టీఏకు అధికారికంగా 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా)'గా నామకరణం చేశారు. దీనిపై మోదీ స్పందిస్తూ.. "భారత్, బ్రిటన్ సంబంధాల్లో ఇదొక చరిత్రాత్మక రోజు. ఏళ్ల తరబడి చేసిన శ్రమ ఫలితంగా ఇరుదేశాల మధ్య సెటా కుదిరింది" అని వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించినందుకు బ్రిటనుకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని నరేంద్ర మోదీ స్పష్టం చేయడం తెలిసిందే.

## బ్రిటన్ రాజుకు మొక్కనిచ్చిన మోదీ



బ్రిటన్ పర్యటనలో భాగంగా ఆ దేశ రాజు ఛార్లెస్-3తో ప్రధాని మోదీ నార్ఫోక్‌లోని సాండ్రింగ్‌హాం ఎస్టేట్‌లో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజుకు ఒక మొక్కను బహూకరించారు. శరదృతువు వచ్చాక దాన్ని ఎస్టేట్లో నాటనున్నట్టు బకింగ్ హాం ప్యాలెస్ ఓ ప్రకటనలో తెలిపింది. మోదీ భారత్‌లో 'అమ్మపేరుతో ఒక మొక్క' కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆ స్ఫూర్తితో బ్రిటన్ రాజుకు మొక్కను బహూకరించారు. అది 'సోనోమా డోవ్' మొక్క. దాన్ని హ్యాండ్‌కర్చీఫ్ చెట్టుగానూ పిలుస్తారు. నాటిన రెండుమూడేళ్లలోనే అధికసంఖ్యలో పూలు పూస్తుంటుంది. బ్రిటన్ పర్యటనను ముగించుకొన్న తర్వాత మోదీ అక్కడి నుంచి మాల్దీవులకు బయలుదేరి వెళ్లారు.

# వరదల్లో పాక్

- గత నెల రోజుల్లో 266మంది దుర్మరణం
- గడచిన 24 గంటల్లో 14మంది మృతి

దాయాది దేశం పాకిస్తాన్‌ను వరదలు వెంటాడుతున్నాయి. గత నెల రోజుల్లో భారీ నష్టాలనే కాదు, ప్రాణ నష్టానికీ కారణమయ్యాయి. గత కొన్ని రోజులుగా పాక్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వర్షాలు, వరదల కారణంగా జూన్ చివరివారం నుంచి ఇప్పటి వరకు 266మంది ప్రాణాలు కోల్పోయినట్టు అక్కడి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్డీఎంఏ) శుక్రవారం వెల్లడించింది. మృతుల్లో 126మంది చిన్నారులే కావడం గమనార్హం. గడిచిన 24 గంటల్లో కుండపోత వర్షానికి 14మంది ప్రాణాలు కోల్పోగా.. 17 మందికి గాయాలయ్యాయని ఎన్డీఎంఏ తాజా నివేదికలో పేర్కొంది. భారీ వర్షాలు, వరదల కారణంగా వేలసంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. వందల కొద్దీ మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పాకిస్తాన్‌లోని పంజాబ్ గవర్నర్ సర్దార్ సలీమ్ హైదర్ పర్యటించి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. కొండచరియలు విరిగిపడటంతో హరిపూర్‌లోని ఖాన్పుర్‌లో అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. జూన్‌లో రుతుపవనాల తాకిడి మొదలైనప్పటి నుంచే వరదలు తీవ్రమయ్యాయని అధికారులు తెలిపారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు ఎన్డీఎంఏ అధికారులు తెలిపారు.



## ముడుచుకున్న
# పొత్తికడుపులు!

- చేతుల్లోనే పిట్టల్లా రాలిపోతున్న పసికూనలు
- గాజాలో చిన్నారుల పరిస్థితి భయానకం..
- అంచనాలకు మించుతున్న ఆకలి చావులు
- పోషకాహార లోపంతో ఆస్పత్రులవద్ద క్యూ
- ప్రాణాలు కాపాడలేకపోతున్నామంటున్న వైద్యులు

తినడానికి తిండి లేదు. తాగడానికి నీళ్లు లేవు.ఉండటానికి నీడ లేదు.. బతికే మార్గమే లేదు. ఇదీ పాలస్తీనియన్ల పరిస్థితి. గాజాలో సాధారణ పౌరుల పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోంది. ఎక్కడ చూసినా ఆకలి కేకలే. ఏడిస్తే కన్నీరు కూడా రాని పరిస్థితి. తిండిలేక అల్లాడుతున్న చిన్నారులు.. చేతుల్లోనే పిట్టల్లా రాలిపోతున్నారు. పోషకాహార లోపంతో నిత్యం వందలాది పసి పిల్లలు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఆహారం, ఔషధాలు లేక వైద్యులు చేతులెత్తేస్తున్నారు. గడిచిన నాలుగు రోజులుగా గాజాలో అనేకమంది చిన్నారులు భరించలేని ఆకలికి బలయ్యారు. "ఉత్తర గాజాలోని పేషెంట్స్ ఫ్రెండ్స్ ఆసుపత్రిలో ఎన్నడూలేని విధంగా చిన్నారుల చేరికలున్నాయి. నిత్యం 200నుంచి 300మంది చేరుతున్నారు. ఈ విపత్తును చూస్తుంటే మాటలు రావడం లేదు. శరీరం బక్కచిక్కి ఎముకలు మాత్రమే కనిపిస్తున్నాయి. పిల్లలు నడవడం, కనీసం ఏడవడానికీ ఓపిక లేదు. వారి పొత్తికడుపులు ముడుచుకుపోయాయి. వీరికి ఇవ్వడానికి ఆసుపత్రిలో సరైన పోషకాహారం కూడా లేదు. కొందరికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నా.. ప్రాణాలను కాపాడలేకపోతున్నాం. ఇంతకంటే దారుణ, భయంకరమైన పరిస్థితి మరొకటి లేదు. మేం కూడా అలసిపోయాం"అని అమెరికా స్వచ్ఛంద సంస్థ తరఫున పనిచేస్తున్న డాక్టర్ రానా సోహైబ్ పేర్కొన్నారు. చిన్నారులకు పోటాషియం ఎంతో కీలకమని, కానీ, అది అందుబాటులో లేకపోవడంతో రానున్న రోజుల్లో మరిన్ని మరణాలు చూడక తప్పని దుస్థితి నెలకొందని వాపోయారు.

### లక్షమందికి తక్షణ అవసరం..

లక్షమంది మహిళలు, చిన్నారులకు అత్యవసర చికిత్స అవసరమని ఐరాసకు చెందిన ప్రపంచ ఆహార కార్యక్రమం విభాగంపేర్కొంది.చాలా కీలక చికిత్సలు ఆగిపోయాయని, అవసరమైన ఔషధాలు అయిపోయినట్టు వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆకలి



చావులకు ఇది ఆరంభం మాత్రమేనని మెడ్గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు, గాజాలో వాలంటీర్‌గా పనిచేసిన డాక్టర్ జాన్ కప్లర్ పేర్కొన్నారు. గడిచిన మూడు వారాల్లో 48 పోషకాహారలోపం సంబంధిత మరణాలు చోటుచేసుకున్నాయని, వారిలో 28మంది పెద్దలు, 20మంది చిన్నారులున్నారని గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. గత ఐదు నెలల్లో 10మంది చనిపోగా ఇప్పుడది వేగంగా పెరుగుతోందని తెలిపింది. మరోవైపు ఐదేళ్లలోపు 21మంది చిన్నారులు ఆకలి కారణంగా ప్రాణాలు కోల్పోయారని, జులైలోనే 13మంది చనిపోయినట్టు గుర్తించామని ఐరాస మానవతా సంస్థ ఓసీహెచ్ఏ తెలిపింది..

### ట్రక్కుల లూటీ..

ఐరాస అంచనా ప్రకారం.. గాజావాసులకు నిత్యం 500–600 ట్రక్కుల ఆహార పదార్థాలు అవసరం. కానీ, ప్రస్తుతం సరాసరి 69ట్రక్కుల్లో మాత్రమే సరఫరా అవుతున్నట్టు ఐరాస చెబుతోంది. అయితే, వీటిని పంపిణీ చేయకముందే.. ఆహారం కోసం అల్లాడుతున్న పాలస్తీనా వాసులు ఈట్రక్కులపై దాడిచేసి లూటీ చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో భారీగా ఆకలి చావులు నమోదయ్యే ప్రమాదముందని, ఆయా దేశాలు తక్షణమే స్పందించి ఆహార పదార్థాలు సరఫరా చేయాలని 115 అంతర్జాతీయ మానవ హక్కుల, స్వచ్ఛంద సంస్థలు ఓ ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# రూట్ అద్భుత శతకం.. పటిష్ట స్థితిలో ఇంగ్లాండ్

- మూడోరోజు ఆట ముగిసేసరికి 544/7
- ప్రస్తుతానికి 186 పరుగుల ఆధిక్యం
- తేలిపోయిన భారత బౌలర్లు

మాంచెస్టర్: స్టార్ బ్యాటర్ జో రూట్ అద్భుత శతకం (150)తో నాలుగో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరుగుతున్న నాలుగో టెస్టు మూడో రోజు శుక్రవారం ఆట ముగిసే సరికి ఇంగ్లాండ్ జట్టు 7 వికెట్ల నష్టానికి 544 స్కోరు చేసి 186 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇంగ్లాంగ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (77, 134 బంతుల్లో, 6 ఫోర్లు), లియామ్ డాసన్ 21 (52 బంతుల్లో, 2 ఫోర్లు) క్రీజ్‌లో ఉన్నారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆలౌటయిన విషయం తెలిసిందే. భారత బౌలర్లలో ఏ మాత్రం వాడి, పదును కనిపించలేదు. పసలేని భారత బౌలింగ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు చాలా స్వేచ్ఛగా పరుగులు సాధించారు. భారత్‌పై ప్రత్యర్థి జట్టు 500 పరుగుల పై చిలుకు స్కోరు చేయటం 2021 తరువాత ఇప్పుడే కావటం గమనార్హం. భారత బౌలర్లలో జడేజా 2, వాషింగ్‌టన్ సుందర్ 2, బుమ్రా 2, అన్షుల్ కంబోజ్, సిరాజ్ ఒక్కో వికెట్ తీశారు.

225/2తో ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్ సమయానికి వికెట్ కోల్పోకుండా 107 పరుగులు చేసి 332/2తో నిలిచింది. భారత బౌలర్లు ఎంత ప్రయత్నించినా వీరిద్దరి భాగస్వామ్యాన్ని విడదీయలేకపోయారు. మూడో వికెట్‌కు 144 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జంటను.. ఓలీ పోప్ (71)ను అవుట్ చేయటం ద్వారా లంచ్ తరువాత వాషింగ్‌టన్ సుందర్ విడదీశాడు. నాలుగో వికెట్‌గా హారీ బ్రూక్ (3)ను వాషింగ్‌టన్ సుందర్ త్వరగానే అవుట్ చేసినా తరువాత జో రూట్, కెప్టెన్ బెన్ స్టోక్స్ ఐదో వికెట్‌కు 150 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పి భారత్‌ను కష్టాల్లోకి నెట్టారు.



### అత్యధిక పరుగుల వీరుల్లో రెండో స్థానానికి రూట్

భారత్‌లో జరుగుతున్న నాలుగో టెస్టులో అద్భుతమైన బ్యాటింగ్‌తో 150 పరుగులు చేసిన ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో రెండో స్థానానికి చేరుకున్నాడు.

ఈ టెస్ట్‌కు ముందు ఐదో స్థానంలో ఉన్న జో రూట్... ఒకేసారి రాహుల్ ద్రవిడ్ (భారత్), జాక్వెస్ కలిస్ (సౌత్ఆఫ్రికా), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా)ను అధిగమించి సెకండ్ ప్లేస్‌కు చేరుకున్నాడు. రూట్ కంటే ముందు భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ 15,921 పరుగులతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. అలాగే ప్రస్తుతం మ్యాచ్ జరుగుతున్న ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో 1,000 పరుగులు పూర్తి చేసిన మొదటి బ్యాటర్‌గానూ రూట్ రికార్డ్ సృష్టించాడు.

### టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితా

1 సచిన్ టెండూల్కర్ – 15,291 పరుగులు.. 200 మ్యాచ్‌లు.. 51 శతకాలు
2. జో రూట్ – 13,379 పరుగులు.. 157 మ్యాచ్‌లు.. 38 శతకాలు
3. రికీ పాంటింగ్ – 13,378 పరుగులు.. 168 మ్యాచ్‌లు.. 41 శతకాలు
4. జాక్వెస్ కలిస్ – 13,289 పరుగులు.. 166 మ్యాచ్‌లు.. 45 శతకాలు
5. రాహుల్ ద్రవిడ్ – 13,288 పరుగులు – 154 మ్యాచ్‌లు.. 36 శతకాలు



### ఆ ముగ్గురు స్టార్లకు ప్రకటనలతో

# భారీ ఆదాయం

### రూ.100 కోట్లపైనే సంపాదిస్తారు: రవిశాస్త్రి

భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లి సంపాదన రూ.100 కోట్లపైనే ఉంటుందని వ్యాఖ్యాత రవిశాస్త్రి పేర్కొన్నాడు. భారత్‌లో క్రికెట్‌కు ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆటలో అద్భుత ప్రదర్శన చేసిన వారిని అభిమానులు దైవసమానులుగా భావించి నెత్తిన పెట్టుకుంటారు. క్రికెట్ ఆడినందుకు బీసీసీఐ చెల్లించే భారీ మొత్తంతో పాటు వాణిజ్య ప్రకటనల ద్వారా స్టార్ క్రికెటర్లు భారీ మొత్తమే సంపాదిస్తారు. ఈ జాబితాలో ఇతరులతో పోలిస్తే సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లి ఆదాయం చాలా ఎక్కువగానే ఉంటుంది. ఇప్పటికీ వీరు యాడ్స్ చేస్తున్న సంగతి తెలిసిందే.

ప్రస్తుతం భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. మాజీ క్రికెటర్ రవిశాస్త్రి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్లతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో రవిశాస్త్రి పాల్గొన్నాడు. ఈ సందర్భంగా 'భారత సూపర్ స్టార్ క్రికెటర్లు ఎంత సంపాదిస్తారు?' అని రవిశాస్త్రిని మైకెల్ వాన్ అడిగాడు. దానికి రవిశాస్త్రి సమాధానం ఇస్తూ.. వారు చాలా సంపాదిస్తారన్నారు. చాలావరకూ ప్రకటనల ద్వారానే వస్తుంది. కచ్చితంగా పది మిలియన్ల పౌండ్లు పైనే ఉంటుందని చెప్పగలను. ఒక్కో పౌండ్ సగటున రూ.100 వేసుకుంటే.. రూ.100 కోట్ల పైనే సంపాదన ఉంటుంది. సచిన్, ధోనీ, విరాట్ వంటి క్రికెటర్లు తమ కెరీర్ సమయంలోనూ కనీసం 15–20 ప్రకటనల్లో నటించేవారు. ఇంకా చాలా చేసే అవకాశం ఉండేది. కానీ, వారు ఎక్కువ మ్యాచ్‌లు ఆడటంతో కుదరలేదు. లేకపోతే ఇంకా ఎక్కువగానే ఆదాయం వచ్చి ఉండేది. ఇప్పటికీ వారు ప్రకటనల్లో కనిపిస్తూ బాగా సంపాదిస్తున్నారని రవిశాస్త్రి వెల్లడించాడు. ఈ సమాధానంతో ఇంగ్లాండ్ మాజీలు ఆశ్చర్యం వ్యక్తం చేయడం గమనార్హం.

# క్రికెట్ కెరీర్‌కు సహకరిస్తానంటూ మైనర్‌పై అత్యాచారం

### - యశ్ దయాళ్‌పై పోక్సో కేసు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బౌలర్ యశ్ దయాళ్‌కు మరిన్ని చిక్కులు ఎదురయ్యాయి. ఇటీవలే అతడిపై యూపీకి చెందిన యువతి తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రాజస్థాన్‌కు చెంది న ఓ అమ్మాయి సంచలన ఆరోపణలు చేసింది. క్రికెట్ కెరీర్‌లో అవకాశాలు ఇప్పిస్తా నని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచా రానికి పాల్పడ్డాడని ఆరోపించింది. బాధితు రాలి ఫిర్యాదు మేరకు రాజస్థాన్ పోలీసులు యశ్‌పై పోక్సో కేసు నమోదు చేశారు.

జైపూర్‌లో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా తొలిసారి తాను యశ్ దయాళ్‌ను కలిసినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. క్రికెట్ కెరీర్‌లో సహకరిస్తానంటూ సీతాపురలోని ఓ హోటల్ కు తనను పిలిచి.. అక్కడ లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపించింది. ఆ తర్వాత నుంచి బ్లాక్‌మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆవేదన వ్యక్తంచేసింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు ఆ అమ్మాయి వయసు 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువైతే కనీసం 10 ఏళ్లు లేకపోతే జీవిత ఖైదు పడే అవకాశం ఉంది.

ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన ఓ యువతి గత నెల యశ్ దయాళ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. గత ఐదేళ్లుగా అతడు తనతో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని.. కాబోయే కోడలు అంటూ ఇంట్లో పరిచయం చేసి ఆ తర్వాత శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేశాడని ఆమె పేర్కొంది. కొంతకాలం తర్వాత అతడికి ఇతర అమ్మాయిలతో సంబంధాలున్నాయని తెలిసిందని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. అయితే, ఈ ఆరోపణలను దయాళ్ ఖండించాడు. అనంతరం దీనిపై అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించగా.. అరెస్టుపై అతనికి స్టే లభించింది.



ఐపీఎల్ 2022లో గుజరాత్ టైటాన్ తరఫున ఎంట్రీ ఇచ్చిన దయాళ్.. ఆ సీజన్లో 11 వికెట్లు తీశాడు. 2025లో ఆర్సీబీ జట్టులోకి వచ్చిన అతడు కీలక బౌలర్ గా మారాడు. మొత్తం 13 వికెట్లు తీసి ఆర్సీబీ కప్పు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.

# అంత నొప్పితో ఆడటం అద్భుతమే

కాలికి తీవ్ర గాయమైనా సరే లెక్కచేయకుండా ధైర్యంగా క్రీజ్‌లోకి వచ్చి దృఢ సంకల్పంతో బ్యాటింగ్ చేసిన రిషబ్ పంత్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ప్రస్తుతం పంత్‌తో పాటు భారత జట్టులో ఉన్న శార్దూల్ ఠాకూర్‌తో పాటు పలువురు మాజీలు పంత్ తెగువను అభినందిస్తున్నారు. అతడి పోరాటాన్ని దేనితోనూ పోల్చలేమంటున్నారు. మాంచెస్టర్‌లో నాలుగో టెస్ట్ రెండో రోజు ఆట ప్రారంభానికి ముందు పంత్ పాదం ఎలా ఉందో తాను తాకి చూశాను.. తాకితేనే విలవిల్లాడేంత నొప్పితో ఆడటం అద్భుతమని శార్దూల్ కొనియాడాడు. పంత్ బ్యాటింగ్‌కు వస్తుంటే భారత్ అభిమానులే కాకుండా ఇంగ్లాండ్ ప్రేక్షకులూ చప్పట్లతో ఆహ్వానించారు. రిషభ్ పంత్‌ను రెండోరోజు ఎలాగైనా బ్యాటింగ్‌కు దింపాలని జట్టు మేనేజ్‌మెంట్ భావించింది. అందుకు తగినట్లుగా వైద్యబృందం తీవ్రంగా శ్రమించింది. పంత్ కూడా చాలా నొప్పిని భరించి బ్యాటింగ్‌కు వచ్చాడు. అతడు చేసిన పరుగులు చాలా విలువైనవి. చాలా నొప్పితోనే క్రీజ్‌లోకి వెళ్లాడు. ప్రేక్షకులతోపాటు మేం కూడా ఎలా ఆడతాడో అని టెన్షన్ పడ్డాం.



కానీ, పంత్ ఆటపై చూపించిన అంకితభావం అద్భుతం. గతంలో చాలా తక్కువ సందర్భాల్లో ఇలాంటివి చూసి ఉంటాం. దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ కూడా చేతికి గాయమైనా సరే వచ్చి బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు పంత్‌ను చూస్తుంటే అదే గుర్తుకొచ్చింది. సానుకూల దృక్పథంతో ఆలోచించే తీరు బాగుంటుంది. నొప్పిని భరించే సామర్థ్యం పంత్‌లో చాలా ఎక్కువ. చాలా నొప్పితోనే బ్యాటింగ్ చేశాడు. కాగా నాలుగో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో పంత్ ఆడతాడా? లేదా? అనేది ఇప్పుడే చెప్పలేం. ఇది పూర్తిగా పంత్ తోపాటు మెడికల్ టీమ్ నిర్ణయంపైనే ఆధారపడి ఉందని శార్దూల్ వెల్లడించాడు. మాజీ క్రికెటర్లు దీప్‌దాస్ గుప్తా, యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ కూడా పంత్‌ను అభినందిస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. కాగా రిషభ్ పంత్ చేసినట్లు.. చాలామంది చేయలేరని ఇంగ్లాండ్ బ్యాటర్ జాక్ క్రాలీ వ్యాఖ్యానించాడు.

## టీఆర్పీకి టెంపర్ తెచ్చిన బాలయ్య



నందమూరి బాలకృష్ణ, ప్రగ్యా జైస్వాల్ హీరో హీరోయిన్లుగా శ్రద్ధా శ్రీనాథ్ కీలక పాత్రలో దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కించిన హిట్ చిత్రం "డాకు మహారాజ్". బాలయ్య కెరీర్‌లో భారీ హిట్టయిన ఈ చిత్రం రీసెంట్‌గానే వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా టెలికాస్ట్‌కి తీసుకొచ్చారు. బిగ్ స్క్రీన్‌పై గర్జించిన డాకు మహారాజ్ ఇప్పుడు స్మాల్ స్క్రీన్‌పైనా సాలిడ్ రెస్పాన్స్ అందుకున్నట్టు తెలుస్తుంది. డాకు మహారాజ్‌కి 8.23 రేటింగ్ వచ్చినట్టు సమాచారం. రీసెంట్‌గా స్టార్ హీరోస్‌లో కానీ పలు భారీ సినిమాలతో పోల్చినా కూడా ఇది సాలిడ్ రేటింగ్ అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా బాబీ డియోల్ విలన్‌గా నటించారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మించింది.



## ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు నిర్వహించాలి

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని పలువురు నిర్మాతలు, ఎగ్జిబిటర్లు డిమాండ్ చేశారు. ఈ నెలాఖరుతో ఫిల్మ్ ఛాంబర్ పాలకవర్గం గడువు ముగియనుండగా.. ప్రస్తుత అధ్యక్షుడు, కార్యదర్శులనే కొనసాగిస్తామనడం చట్ట విరుద్ధమని మండిపడ్డారు. తెలిసిన వ్యక్తులే ఛాంబర్ పాలకవర్గంలో ఉంటే ప్రభుత్వాలతో పనులు చేయించుకోవచ్చన్న పాత కార్యవర్గం వాదన అర్థరహిత మన్నారు నిర్మాత, ఫిల్మ్ ఛాంబర్ మాజీ కార్యదర్శి అశోక్‌కుమార్. ఫిల్మ్ చాంబర్లోనే ఐక్యత లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఫిల్మ్ చాంబర్ గౌరవాన్ని దెబ్బతీసేలా కొంతమంది వ్యక్తులు ప్రవర్తిస్తున్నారని, ఇలా అయితే ప్రభుత్వాల వద్దకు చిత్ర సమస్యలను ఎలా తీసుకెళ్లగలమని అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఛాంబర్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సినిమాలపై సలహాలివ్వను

సోదరుడు ఆనంద్‌కు సినిమాల విషయంలో ఎలాంటి సలహాలు, సూచనలు ఇవ్వనని విజయ్ దేవరకొండ అన్నారు. భవిష్యత్తులో... తన కుమారుడి విషయంలోనూ అలాగే ఉంటానన్నారు. 'కింగ్డమ్' మూవీ ప్రమోషన్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "ఫలానా సినిమా చేస్తున్నానని ఆనంద్ నాకు చెబుతాడు. అంత వరకేగానీ.. కథేంటి? దర్శకుడెవరు? తదితర వివరాలు అడగను. అతడు తప్పులనుంచి పాఠాలునేర్చుకోవాలని అనుకుంటుంటా. 'నటుడిగా ప్రయాణం ఎంత కష్టమో నాకు తెలుసు. అందుకే.. నీపై నీకు నమ్మకముంటేనే చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టు. లేదంటే వద్దు' అని ఇండస్ట్రీ లోకి వచ్చే ముందేచెప్పా. ప్రారంభంలో కొంత కష్టమైనప్పటికీ ఇప్పుడు తనదైన శైలి కథలు ఎంపిక చేసుకుంటూ ముందుకెళుతున్నాడు. నా కుమారుడినీ ఇలాగే ట్రీట్ చేస్తా" అన్నారు. కోలీవుడ్ హీరోలు సూర్య,కార్తీలాగే తామూ ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన స్పై యాక్షన్ చిత్రమే 'కింగ్డమ్'. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. ఈ సినిమా ఈనెల 31న విడుదల కానుంది.



### సీక్రెట్ మౌంటెన్‌పై
## చర్చించా...

ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ కలిశారు. ఓ ఏఐ ప్రాజెక్టుకు సంబంధించి తాము చర్చించుకున్నామని రెహమాన్ తెలిపారు. శుక్రవారం ఎక్స్ వేదికగా రెహమాన్ ఈ విషయం వెల్లడించారు. శామ్‌ను అతని కార్యాలయంలో కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వర్చువల్ గ్లోబల్ బ్యాండ్ 'సీక్రెట్ మౌంటెన్' గురించి తాము చర్చించుకున్నామని తెలిపారు. సంగీతంలో కొత్త ఆవిష్కరణల కోసం ఏఐ టూల్సును వినియోగించడంపై మాట్లాడినట్టు వెల్లడించారు. దీనికి శామ్‌తో దిగిన ఫొటోను కూడా ఆయన పంచుకున్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ఏఐ దూసుకుపోతుంది. దీన్ని ఉపయోగించి అనేకమంది దివంగత గాయకుల వాయిస్‌తో పాటలు సృష్టిస్తున్నారు. దీనిపై ఇటీవల రెహమాన్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల మంచి, చెడు రెండూ ఉన్నాయన్నారు. గత కొన్ని రోజులుగా దీని వినియోగం బాగా పెరిగిపోయిందని, అది తనను ఆందోళనకు గురిచేసిందన్నారు. కొన్ని చెత్త పాటలను కూడా గొప్పగాయకులు పాడినట్టు క్రియేట్ చేయడంపై మండిపడ్డారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని వినియోగించుకోవడానికి కొన్ని పరిమితులు ఉంటాయని అందరూ తెలుసుకోవాలని సూచించారు. ఇక, 'లాల్ సలామ్'లో దివంగత గాయకులు బంబా బక్యా, షాహుల్ హమీద్‌ల గాత్రాన్ని రెహమాన్ ఏఐతో పునఃసృష్టించిన సంగతి తెలిసిందే.



## మెస్మరైజ్ యాక్షన్ వార్-2

ఇటు టాలీవుడ్ అటు బాలీవుడ్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'వార్ 2' ట్రైలర్ వచ్చేసింది. బాలీవుడ్‌లో ఎంతో పాపులర్ అయిన 'వార్' చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమాను దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించారు. ఎన్టీఆర్, హృతిక్‌లు పోటాపోటీగా తలపడుతూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నారు. 'ఎవరూ చేయలేని పనిని నేను చేసి చూపిస్తాను.. ఎవరూ పోరాడలేని యుద్ధాన్ని నేను పోరాడతాను' అంటూ ఎన్టీఆర్ డైలాగ్ ఆకట్టుకుంటోంది. ట్రైలర్ ఆద్యంతం మాస్ ఎలివేషన్స్, అదిరిపోయే యాక్షన్ విజువల్స్, ఆకట్టుకునే డైలాగులతో దుమ్ములేపింది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ తమ పర్ఫార్మెన్స్‌తో సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అంతేగాక వారు చేసే యాక్షన్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేయనుంది. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన సినిమాకు ప్రీతమ్ సంగీతం అందిస్తున్నాడు. బాక్సాఫీస్ దగ్గర విధ్వంసం సృష్టించేందుకు స్టార్ హీరోలు ఇద్దరూ సిద్ధమయ్యారు. ఆగస్టు 14న సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు.

### సందీప్ నమ్మకానికి
## ధన్యవాదాలు

'సైయారా' చిత్ర విజయంపై సందీప్ వంగాకు దర్శకుడు మోహిత్ సూరి ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా విజయం సాధిస్తుందని మొదట నమ్మింది సందీప్ అని పేర్కొన్నారు. "సైయారా"ను నమ్మిన మొదటి వ్యక్తి సందీప్ వంగా. బహిరంగంగా దీనికి మద్దతిచ్చి పోస్ట్ పెట్టింది కూడా ఆయనే. నేనెంతో ఆరాధించే దర్శకుడు. ఆయన కథలను తెరకెక్కించే విధానమంటే నాకెంతో ఇష్టం. ఆయననుంచే స్ఫూర్తి పొందుతాను. ఏ విషయాన్నైనా నిర్భయంగా చెబుతారు. దాన్ని నేను గౌరవిస్తాను. ప్రజల హృదయాలను హత్తుకునేలా సినిమాలు తీస్తారు. అందుకే ఆయన కథలకు అందరూ కనెక్ట్ అవుతారు. మీలాంటి వారి అడుగుజాడల్లో నడవడం నాకెంతో గర్వంగా ఉంది. ఎప్పటికీ మీకు అభిమానినే" అని సందీప్ వంగాకు ధన్యవాదాలు తెలిపారు. ఇక 'సైయారా' ట్రైలర్ రిలీజైన రోజే సందీప్ వంగా తన సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపించారు. దీని మొదటిరోజు మొదటి షో చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సినిమా మోహిత్ సూరి చేసిన మ్యాజిక్ అన్నారు. ఎలాంటి ప్రచారం లేకుండా విడుదలైన 'సైయారా' భారీ విజయాన్ని సొంతం చేసుకుంది.

## రిటైర్మెంట్ తరువాత క్యాబ్‌డ్రైవర్‌గా...



వడివేలుతో కలిసి 'మారీశన్' కామెడీ థ్రిల్లర్‌తో త్వరలో ఆడియన్స్ ముందుకొస్తున్నాడు ఫహాద్ ఫాజిల్. సినిమా ప్రమోషన్స్‌లో మీడియాతో మాట్లాడే సందర్భంలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. సినిమాల నుంచి రిటైరైన తర్వాత క్యాబ్ డ్రైవర్‌గా బార్సిలోనాలో బతుకుతానన్నాడు. అది తనకెంతో ఇష్టమైన పని అనీ పేర్కొన్నారు. "మేము కొన్ని నెలల క్రితం కూడా బార్సిలోనా వెళ్లాం. నాకెంతో ఇష్టమైన ప్రదేశమది. ప్రేక్షకులు నన్ను తెరపై చూసి 'ఇక చాల్లే చూడలేకపోతున్నాం..' అనుకున్న రోజు అక్కడికి వెళ్లి స్థిరపడతాను. ప్రజలను ఒక ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్తా. నేను సరదాగా చెప్పడం లేదు. జనాలను వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుంది. అది నా దృష్టిలో చాలా గొప్ప పని. డ్రైవింగ్ అంటే నాకెంతో ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తాను" అని చెప్పారు. గతంలోనూ ఫహాద్ ఇదే విషయాన్ని చెప్పారు. సినిమాలు కాకుండా మీకు ఏ పని అంటే ఇష్టమని అడిగితే.. "ఉబర్ డ్రైవర్‌గా ఉండడం కంటే నాకు ఆనందాన్నిచ్చే పని మరొకటి ఉండదు. బార్సిలోనాకు వెళ్లి స్పెయిన్ మొత్తం తిరుగుతూ ప్రజలను తిప్పుతుంటాను" అని తెలిపారు. ఈ విషయాన్ని తన భార్య నజ్రియాకు కూడా చెప్పినట్టు తెలిపారు.